18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 26 సెప్టెంబర్ 2024 | పేజీలు 16

వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ పై

# రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి మేజర్ న్యూస్: రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా పెరటి కోళ్ల పెంపకంపై మరియు వ్యవసాయ ఉత్పత్తులు మార్కెటింగ్ పై రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి లోని సాయి ఆరామం నందు ప్రభుత్వ , ప్రైవేటు భాగస్వాముల అమలపై వ్యవసాయ అనుబంధ రంగాల జిల్లా అధికారులతో, రైతులతో సమీక్ష నిర్వహించారు. పొలాలలో భద్రత, పశువుల ఉత్పత్తి పద్ధతులను మెరుగుపరచడానికి కొత్త విధానాలను ఉపయోగించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనిపై రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సత్యసాయి జిల్లాలోని రొళ్ల, తనకల్లు మండలాల్లోని 32 గ్రామాలలో ఈ ప్రాజెక్ట్ పనిచేస్తుందని ,ఈ ప్రాజెక్టులో మంచి ఫలితాలు సాధించిన రైతుల అభిప్రాయాలను ఇతరులకు తెలియజేయవలసిన బాధ్యత మీ పైన ఉన్నదని పేర్కొన్నారు. రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ రవికాంత్, వ్యవసాయ అధికారి సుబ్బారావు, డిఆర్డిఏ పిడి నరసయ్య, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, పశుసంవర్ధక శాఖ అధికారి, కృష్ణ చైతన్య, మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



RICT COORDINATOR, APSWREI SOCIETY, ANANTAPUR & SRI SATHYA SAI DISTRICTS
5th Class Allotted Admissions Based on Merit

| ass | B/G | Name of The Student | Father Name | Candidate ID | Caste | Mobile No | Allotted School | Marks | Gender Rank |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | B | S G YUVARAJ | M GURUSWAMY | 24008121 | SC | 9353351223 | Kanekal | 18 | 9256 |
| 5 | B | KOLA AKSHAY KUMAR | KOLA SUDHAKAR | 24030591 | SC | 9381525154 | Kalasamudram | 18 | 9291 |
| 5 | B | MUNTHA SIVASANKAR | MUNTHA SARDANAPPA | 24003251 | SC | 8897513408 | Kanekal | 18 | 9296 |
| 5 | B | Kasipogula Prudhvi Nandhan | Kasipogula Nagarjuna | 24044879 | SC | 9154453531 | B.Pappur | 18 | 9300 |
| 5 | B | Harijana Durgesh | B anjineya | 24076632 | SC | 9885785745 | Kanekal | 18 | 9352 |
| | B | G VARUN | G RAMBABU | 24013194 | SC | 9959403732 | B.Pappur | 18 | 9378 |
| 5 | B | M KOUSHIK | M SOMASEKHAR | 24009751 | SC | 9000542391 | B.Pappur | 18 | 9396 |
| | B | Vetti aravind | Vetti kollappa | 24004306 | SC | 8688335369 | Kanekal | 18 | 9400 |
| | B | Bhumipakula Mokshagna | B Krishna | 24079705 | SC | 8688272369 | Kanekal | 18 | 9410 |
| | B | MADIGA ABHISHEK KUMAR | HARIJAN SATYANNA | 24016530 | SC | 9347508557 | Kanekal | 18 | 9415 |
| | B | YERUKALA BHARGAVA | Y VENKATA SWAMY | 24011669 | ST | 8374939206 | Kanekal | 25 | 5473 |
| | B | Eslavath Harish nai | Eslavath Sudheer | 24075041 | ST | 7386006626 | Kanekal | 25 | 5485 |
| 3 5 | B | ENDRAVATH MOKSHITH NAIK | NAIK | 24011828 | ST | 8074241438 | | | |
| 4 5 | B | A ARJUN CHOWDARY | A RAMESH | | | | | | |

# ప్రవేశ పరీక్షలో 13 మార్కులు

# మెరిట్ లిస్ట్‌లో 18 మార్కులు

అనంతపురము రూరల్ మేజర్‌న్యూస్

ఇలా అనేక మంది 12, అంతకంటే తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులకు సీట్లు ఇచ్చారు... నా కుమారుడికి ప్రవేశ పరీక్షలో 17 మార్కులు వచ్చాయి... సీటు కోసం మూడు నెలలు తిరుగుతున్నా ... సీటు వస్తే ఫోన్ చేసి చెబుతారని డీసీవో కార్యాలయ అధికారులు,



DR.B.R.Ambedkar Gurukulams
BRAGCET-2024-25
Rank Card For 5th Class Admissions

| | | | |
|---|---|---|---|
| Candidate ID : 24016530 | Aadhar Number: 294XXXXXX066 | DOB: 13-01-2015 | |
| Gender: M | Father Name: Harijan Satyanna | Candidate Name: Madiga Abhishek Kumar | |
| Caste: SC | Mobile Number: 9347508557 | Hallticket Number: 24016530 | |

| Max Marks | Marks Obtained | Caste Rank | Gender Rank | Zone Rank(ZONE - 4) |
|---|---|---|---|---|
| 50 | 13 | 5606 | 14070 | 8061 |

ఐదవ తరగతిలో ప్రవేశ పరీక్షలో మాదిగ అబిషేక్‌కు 13 మార్కులు వచ్చిన జాబితా

కణేకల్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చెబుతున్నారు తప్ప ఇంత వరకు సీటు ఇవ్వలేదని గుమ్మగట్టం మండలం కోనాపురంకు చెందిన విద్యార్థి ఎం. అభిషేక్ తండ్రి ఎం. మల్లికార్జున వాపోయారు. బుధవారం తన కుమారుడుతో కలిసి ఎం. మల్లికార్జున అనంతపురము జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమర్‌ను కలిసి

మిగతా 4లో

### నా కుమారుడికి 17 మార్కులు వచ్చినా.. సీటు ఇవ్వలేదు.. మూడు నెలలుగా తిరుగుతున్నా

- గురుకుల పాఠశాలలో సీటు వస్తుందని.. చదువుతున్న పాఠశాలలో టిసి కూడా తీసుకువచ్చా
- ఇప్పుడు సీటు ఇవ్వలేదు.. అక్కడ టిసి తీసుకురావడంతో పాఠశాలకు వెళ్లే పరిస్థితి లేదు
- నా కుమారుడు ఈ సంవత్సర మంతా చదువుకు దూరమయ్యాడు
- న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు కుమారుడితో కలసి తండ్రి విజ్ఞప్తి

అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష (బాగ్‌సెట్)లో 13 మార్కులు వచ్చిన విద్యార్థికి.. డీసీవో కార్యాలయ అధికారులు మెరిట్ లిస్ట్‌లో 18మార్కులు వచ్చినట్లు చూపించి ఆ విద్యార్థికి గురుకుల పాఠశాల లో సీటు ఇచ్చారు..



## వంకపోరం భూమిని ఆక్రమించి పేదలతో గుడిసెలు

- వేల రూపాయలు ఖర్చు పెట్టి గుడిసెలు, షెడ్ల నిర్మాణాలు
- గుడిసెల్లో దళిత సంఘాల జెండాలు, బోర్డులు ఏర్పాటు
- వరదలు వస్తే గుడిసెలకు ముప్పే ..
- భూములపై స్టేటస్ కో విధించిన హైకోర్టు
- హైకోర్టు తీర్పు మేరకు తదుపరి చర్యలు : తహశీల్దార్

04






కనేకల్లు మండలం హనకనహాళ్‌లో

## రథానికి నిప్పంటించిన ఘటనను ఛేదించిన పోలీసులు

- అదే గ్రామస్తుడి పనే...ఒకరి అరెస్టు... రథం తయారీలో గ్రామస్తుల సహకారం, చందాలు తీసుకోలేదనే అక్కసుతో ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు వెల్లడి
- ఈ ఘటనపై విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించిన ఎస్పీ పి.జగదీష్
- రథానికి నిప్పు పెట్టినట్లు వెలుగు చూసిన తక్షణమే స్పందించిన ఎస్పీ
- డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీంలతో పాటు రంగంలోకి నాలుగు ప్రత్యేక బృందాలు
- ఇంకా ఎవరి పాత్ర అయినా ఉందేమోననే కోణంలో సమగ్ర దర్యాప్తుకు జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కనేకల్లు మండలం హనకనహాళ్ గ్రామం లోని రథానికి నిప్పంటించిన ఘటనను

04



307 సెక్షనా? అయితేనేం..

## ఐ డోంట్ కేర్

- దర్జాగా తిరుగుతున్న నిందితులు
- పట్టించుకోని పోలీసు యంత్రాంగం
- సామాన్య ప్రజలకైతే ఓ న్యాయం రాజకీయ నాయకుల కైతే మరో న్యాయమా?
- పోలీసులపై విమర్శలు గుప్పిస్తున్న ప్రజానీకం
- గతంలో పనిచేసిన పోలీస్ అధికారులు ఉండడంవల్లేనా?

ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరంలో పోలీసులు వివరిస్తున్న తీరుపట్ల సామాన్య ప్రజలు సైతం ప్రశ్నించే పరిస్థితి నెలకొంటోంది. సామాన్యులకైతే ఒక న్యాయం రాజకీయ నాయకులకు అయితే మరో న్యాయమా అన్న ప్రశ్న ప్రతి ఒక్కరిలో ఉత్పన్నమవుతోంది. అందుకు కారణం ఇటీవల రెండు రోజుల

మిగతా 2లో



# దూడలకు బూస్టర్ డోస్ టీకాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా బుధవారం కోనాపురంలో పశుసంవర్ధక శాఖ ద్వారా అందిన సేవలు, గత నెల గాలికుంటు వ్యాధి నియంత్రణలో భాగంగా టీకాలు వేసిన దూడలకు మరల గాలికుంటు వ్యాధి బూస్టర్ డోస్ టీకాలు వేయడం జరిగింది. బూస్టర్ డోస్ టీకాలు వేయడం ద్వారా దూడల్లో 90 శాతం వ్యాధి నిరోధక శక్తి వస్తుందని కనుక రైతులు తమ దూడలకు రెండవసారి కూడా ఈ టీకాలు వేయించు కోవాలని పశువైద్యాధికారి రమేష్ సూచించారు. కోనాపురం గ్రామంలో బుధవారం 22 దూడలకు గాలికుంటు వ్యాధి బూస్టర్ టీకాలు వేసి, దూడలకు మరియు జీవాలకు పైపర్ జిన్ అనే నట్టల నివారణ మందు త్రాగించడం జరిగింది. అనంతరం గొడ్డుమోతు సమస్యలతో బాధపడుతున్న 6 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు సరఫరా చేయడం జరిగింది.

# బాల్య వివాహాలతో అమ్మాయిల భవిష్యత్తు ప్రశ్నార్థకం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్యంలోనే వివాహాలు జరిపితే ఆడపిల్లల చదువుతోపాటు వారి ఆరోగ్యం ప్రశ్నార్థకమవుతుందని సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎండి షఫీ తెలిపారు. బుధవారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం పట్ల అవగాహన కల్పించారు. నిర్ణీత వయస్సు 21 ఏళ్లు నిండిన తర్వాతే అమ్మాయి, అబ్బాయిలకు పెళ్లిళ్లు చేయాలని సూచించారు. బాల్యవివాహాల నిరోధక చట్టం ప్రకారం చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. బాల్యవివాహాలతో అమ్మాయిలు చిరు వయసులోనే గర్భాధారణ జరిగి అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని గుర్తు చేశారు. అబ్బాయిల మీద మోజుతో గర్భంలో ఉన్న శిశు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, ఆడ శిశువు అయితే అబార్షన్ ద్వారా బృణ హత్యలకు పాల్పడుతున్నారని, అలా చేయడం నేరమని తెలిపారు. గర్భస్థ లింగ నిర్ధారణ చేయించుకున్నా, చేసినా అలాంటి వారికి శిక్ష తప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎం కుమారి భాయ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రమదానంతో రహదారి మరమ్మతు పనులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మోపిడి గ్రామంలో బుధవారం గ్రామస్తులు తమ శ్రమదానంతో రహదారిని చెక్కబెట్టారు. గ్రామంలోని కోట వీధి లో నివాసముండే గ్రామస్తులు ప్రధానంగా రాకపోకలు సాగించే రహదారి గుంతలు, కంప చెట్లతో నిండి ఉండడంతో అక్కడ తీవ్రమై న ఇబ్బంది నెలకొంది. అక్కడ రాకపోకలు సాగించేందుకు స్థానికులు తీవ్రమైన అవస్థలు పడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో కాలనీవాసులు సమి ష్టిగా తమ శ్రమదానంతో రహదారి మరమ్మత్తు పనులు చేసేందుకు ముం దుకొచ్చారు. అక్కడ ఉన్న గుంతలను పూడ్చడంతోపాటు కంప చెట్లు తొల గించి రహదారిని శుభ్రం చేసుకున్నారు. దీంతో ఇన్నాళ్లు ఎదుర్కొన్న రహ దారి ఇబ్బందులు తొలగిపోయినట్లు కాలనీవాసులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# టీడీపీ మాజీ కౌన్సిలర్ మృతి



**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గుత్తి ఆర్ యస్ కు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ సూరి(48) గుండెపోటుతో బుధవారం తెల్లవారు జామున మృతి చెందారు. ఈ వివిధ షయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అయన సోదరుడు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ టిడిపి పట్టణ అద్యుక్షులు యంకే చౌదరి, మండల కన్వీనర్ బర్ధివలి, టిడి పి నాయకులు దిల్కాశీనా, ప్రతాప్ శ్రీనా, రమేష్ తదితరులు వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుడు తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు చేసి పార్టీ అభ్యున్నతికి కృషి చేశారన్నారు. పార్టీకి అయన లేని లోటు తీరదని అయన సేవలు అమూల్యమైనవని వారు కొనియాడారు.

## 307 సెక్షనా అయితేనేం..?

# ఐ డోంట్ కేర్..

▸▸ మొదటి పేజీ తరువాయి

క్రితం జరిగిన వైసిపి ఎన్డీఏ కూటమి మధ్య జరిగిన రణరంగమే. గత సోమవారం సబ్ జైల్ వేదికగా వైసిపి బిజెపి వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్నాయి. దీంతో పోలీసులు ఇరువురు మధ్య కేసులు నమోదు చేశారు. కాగా వైసీపీ చెందిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి పాటు 7 మందిపై హత్యా యత్నం కేసు నమోదు కాగా ఇప్పటి వరకు అరెస్టు చేయక పోవడం పట్ల పోలీసులపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇరు వర్గాలపై కేసు నమోదు జరిగి మూడు రోజులు కావస్తున్న ఇప్పటికీ ఎవరిని అరెస్టు చేయకపోవడం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఎక్కడైనా సామాన్యులు ఘర్షణకు దిగితే వారిపై లాఠీలతో విరుచుకుపడే పోలీసులు రాజకీయ నాయకుల పై మాత్రం మెతక వైఖరి అవలంబించడం ఎంతవరకు న్యాయమని పలువురు ప్రశ్నించే పరిస్థితి ఏర్పడుతోంది.

### పలువురుపై హత్య యత్నం కేసు నమోదు చేసినా...

వైసిపి, ఎన్డీఏ కూటమి మధ్య ధర్మవరం సబ్ జైలు వద్ద సోమవారం పెద్ద ఎత్తున ఘర్షణ చోటుచేసుకుంది. ఇందులో పలువురుపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కొందరిపై నాన్బెయిలబుల్ కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేసి ఇప్పటికి మూడు రోజులైనా ఒక్కరిని కూడా అదుపులోకి తీసుకొని అరెస్టు చేయకపోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అంతేకాకుండా ఆ పోలీసులకే సవాలు విసురుతూ అత్యా యత్నం కేసులో నిందితులు బహిరంగంగా తిరుగుతున్న పోలీసులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం విమర్శలకు దారితీస్తోంది. ఇదే ఘటన సామాన్య ప్రజానీకంలో జరిగి ఉంటే పోలీసుల తీరు ఎలా ఉంటుందో తలుచుకుంటేనే ఒళ్ళు జలదరించక తప్పదని ప్రజానీకం పేర్కొంటోంది. ఘర్షణ జరిగి 24 గంటలు దాటిన వైసిపి పక్షాన నుంచి ఫిర్యాదులు తీసుకోవడం వెనుక పోలీస్ అధికారి పాత్ర ఎంతో ఉందన్నది కూటమి వర్గాలు పేర్కొంటున్నాయి. బిజెపి తరఫున ఒకరు ఫిర్యాదు చేస్తే, వైసీపీ తరఫున ముగ్గురు తో ఫిర్యాదులు తీసుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### గతంలో పనిచేసిన పోలీసులు ఇంకా కొనసాగుతుండడం వల్లేనా..?

గత వైసిపి ప్రభుత్వం పోలీస్ అధికారులు కిందిస్థాయి సిబ్బంది ఇంకా కొనసాగుతూ ఉండడం వల్లనే అరెస్టు చేయడంలో వెనుకంజ వేస్తున్నారన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. పోలీస్ కిందిస్థాయి సిబ్బంది లో కూడా కొంతమంది గత ప్రభుత్వంతో అంట కాగడం ఇక్కడ జరుగుతున్న తీరుపై ఎప్పటికప్పుడు ఉప్పందిస్తున్నారన్న విమర్శలు ఎన్డీఏ కూటమి వర్గాలు పేర్కొంటున్నాయి. సాక్షాత్తు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కొందరి పోలీసుల వ్యవహార శైలిపై తీవ్రస్థాయిలో మండిపడం వెనుక ఆ కొందరు పోలీసులు వ్యవహార తీరేనన్నది ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎన్డీఏ కూటమిలో విభేదాలు ఉన్నాయన్న నేపంతో కొందరు పోలీసులు ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు కొందరు కూటమి నాయకులే పేర్కొనడం విశేషం. అయితే మూడు రోజుల క్రితం జరిగిన బిజెపి వైసిపి ఘర్షణలో బిజెపికి మద్దతుగా టిడిపి జనసేన నాయకులు ఏకతాటిపైకి రావడం పోలీసు వర్గాల్లో సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మాలో ఎన్ని విభేదాలు ఉన్నా అవసరమనుకుంటే అందరం కలిసి పోతామన్న సాంకేతాలు ఇచ్చినట్లయింది. వైసిపి తో చట్టపట్టలేసుకొని తిరుగుతున్న నలుగురు కానిస్టేబుళ్లు ఎప్పటికప్పుడు ఇక్కడ జరుగుతున్న వ్యవహారాలన్నీ అవతలికి మోస్తున్నారన్న విమర్శలు కూటమి వర్గాల ద్వారా వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధినాయకులు చొరవ తీసుకొని పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేయకపోతే మున్ముందు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఎన్ డి ఏ కూటంలోని పలువురు పేర్కొంటున్నారు.

# శెట్టూరు ఎంపిడిఓ కార్యాలయంలో 'మన ఇల్లు మన గౌరవం'పై అవగాహన



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 'మన ఇల్లు మన గౌరవం' అనే కార్యక్రమం భాగంగా బుధవారం శెట్టూరు ఎంపీడీవో కార్యాలయం నందు మండల స్పెషల్ ఆఫీసర్ ఈషాన్ బాషా, ఎస్ఇ (ఆర్డబ్ల్యుఎస్), హౌసింగ్ ఏఈ ప్రసాద్, ఎంపీడీవో రఘురాం రావు, తహశీల్దార్ ఈశ్వరయ్య శెట్టి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల తేది 28.09.2024 నాడు జరిగే అన్నీ లేఅవుట్స్ నందు ప్రొద్దున 10.00 గంటలకు మరియు సాయంత్రం 3.00 గంటలకు సొంతస్థలం యొక్క ఇల్లు దగ్గర లబ్దిదారుల అవగాహన సదస్సుల కార్యక్రమం ద్వారా ప్రతి లబ్దిదారునికి అవగాహన కల్పించాలని కోరారు. ఇందులో భాగంగా ఈ సమావేశానికి డిఈఈ ఆర్ డబ్ల్యూ యస్ చంద్రశేఖర్, ఏఈ అర్ డబ్ల్యూ యస్ సురేంద్ర ప్రసాద్, ఎపిఓ నీరజ, ఏపీఎం సర్ధనప్ప, అన్ని సచివాలయంల ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ మరియు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది.

# స్కూల్ గేమ్స్‌లో నియోజకవర్గ స్థాయిలో సత్తా చాటిన శ్రీనివాస విద్యానికేతన్ విద్యార్థులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు నిర్వహించిన క్రీడా పోటీలలో నియోజకవర్గ స్థాయిలో బుధవారం ఉరవకొండ నందు నిర్వహించిన క్రీడా పోటీలలో బెళుగుప్ప గ్రామ శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఎన్నిక కావడం జరిగింది. చెస్ అండర్ 14 విభాగంలో బి హేమంత్ కుమార్ 9వ తరగతి మొదటి స్థానంలో నిలవగా, అండర్ 17 విభాగం లో ఎ నిఖిల్ 9వ తరగతి 5వ స్థానంలో నిలిచి జిల్లా స్థాయిలో స్థానం సంపాదించుకున్నారు. అలాగే బ్యాడ్మింటన్ క్రీడలో అండర్ 14 బాలికల విభాగంలో కె గాయత్రి 7వ తరగతి రెండవ స్థానంలో, అండర్ 17 బాలికల విభాగంలో జి రోజా 10వ తరగతి, ఆర్ బ్రహ్మేశ్వరి 8 వ తరగతి ( డబుల్స్ ) రెండవ స్థానంలో అండర్ 17 బాలుర విభాగంలో జి వర్ధన్ ప్రసాద్ 10వ తరగతి ఎల్ హేమేశ్వర రెడ్డి 8వ తరగతి (డబుల్స్) రెండవ స్థానంలో నిలిచారు. అథ్లెటిక్స్ విభాగంలో 200 మీటర్ల పరుగు పందెంలో బి చందన 10వ తరగతి రెండవ స్థానం సంపాదించుకుంది. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయరాలు సుమ, ఉపాధ్యాయ బృందం అభినందించింది.

## వందరోజుల పాలనలో...

# ఆగిపోయిన అభివృద్ధికి మహర్దశ

### చిన్న ముష్టూరులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆగిపోయిన అభివృద్ధిని తిరిగి పరు గులు పెట్టిస్తున్నారని తెదేపా సీనియర్ నాయకులు నెట్టెం రాంబాబు అన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు మండలంలోని చిన్న ముష్టూరు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా తెదేపా శ్రేణులతో కలిసి నెట్టెం రాంబాబు ఇంటింటిని సందర్శించి వంద రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. వైయస్ జగన్ ఐదేళ్ల వైకాపాలనలో అభివృద్ధిని గాలికి వదిలేశారని విమర్శించారు. ఐదేళ్లలో ఆగిపోయిన అభివృద్ధి పనులను చంద్రబాబు తిరిగి పరుగులు పెట్టించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో మెగాడీఎస్సీతో నిరుద్యోగ యువతకు భరోసా కల్పించినట్లు గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 175 అన్న క్యాంటీన్లు ప్రారంభించి రూ.5లకే పేదల కడుపు నింపుతున్నట్లు కొనియాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛను పేరుతో గతం తో పోల్చితే అదనంగా వెయ్యి పెంచి ప్రతినెలా ఒకటో తేదీ రూ 4 వేలు పింఛన్ తమ ఇంటి వద్దే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరుపేదల కోసం భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణ కుమార్, తెదేపా నాయకులు నెట్టెం శివరాం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### మాంటిస్సోరి హైస్కూల్‌కు డైనమిక్ స్కూల్స్ 2024 అవార్డు అందజేత



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో ఎడ్యుకేషన్ టుడే హోస్ట్ చేసిన హైదరాబాద్ ఎడ్యుకేటర్ సమ్మిట్ 2024లో మాంటిస్సోరి హైస్కూల్‌కు డైనమిక్ స్కూల్స్ 2024 అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో మా పాఠశాల డైరెక్టర్లకు గౌరవనీయమైన అవార్డును అందించారు. ఈ గౌరవాన్ని సాధించిన ఆంధ్రప్రదేశ్‌లోని అతికొద్ది సంస్థలలో మమ్మల్ని ఒకటిగా గుర్తించడం జరిగింది. భారతదేశం నలుమూలల నుండి 500 పైగా పాఠశాలలు హాజరయ్యారు. మా దర్శకులు ప్రభాకర్, శ్రీనివాస్, అనిల్ మరియు నాగార్జున 25-09-2024న ఈ అవార్డును సగర్వంగా స్వీకరించారన్నారు.

# పాఠశాల స్థాయిలో చెకుముకి సైన్స్ సంబరాలు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా చెకుముకి సైన్స్ సంబరాలు 2024 పాఠశాల స్థాయి పోటీల్లో భాగంగా బుధవారం నాడు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమక్షంలో సైన్సు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో చెకుముకి పరీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్, సిద్దాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు. శ్రీ గౌరీ శంకర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా జిల్లా జన విజ్ఞాన వేదిక వారు విద్యార్థులకు సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందింప చేయడానికి, పిల్లల్లో సృజనాత్మక విలువలు, నైపుణ్యాలు పెంపొందించడానికి, పోటీ పరీక్షల ద్వారా విద్యార్థులు వారి ప్రతిభను నిరూపించుకోవడానికి ఈ చెకుముకి పరీక్ష ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని, భహులైచ్చిక ప్రశ్నల ద్వారా విద్యార్థుల్లో అవగాహన సామర్థ్యాన్ని పెంపొందించుకుంటారని వారు ఈ సందర్భంగా తెలిపారు పాఠశాల స్థాయి చెకుముకి పరీక్ష లో ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులను అక్టోబర్ 1వ తేదీన జరిగే మండల స్థాయి చెకుముకి పరీక్షకు పంపడం జరుగుతుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్, సిద్దాపురం నుండి స్వాతి ,హేమావతి ,తిప్పేరుద్ర నాయక్, మండల స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. జడ్పీహెచ్ఎస్ డి.హిరే హాల్ ఉన్నత పాఠశాల నుండి తరగతికి ఒక్కరు చొప్పున



ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామాంజనమ్మ తెలిపారు. అలాగే జడ్.పి.హెచ్.ఎస్ పులకుర్తి పాఠశాల నుండి ప్రీతి, తనుశ్రీ,అజయ్, ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియమ్మ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడినహల్లి పాఠశాల నుండి కళ్యాణి, శంకర్,కేశవమూర్తి, ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ గారు తెలిపారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల నుండి గంగ శ్రీ, అంకిత,బంధన, ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ సాధిజా, తెలిపారు. వచ్చే నెల 1వ తేదీన వీరందరికీ మండల స్థాయి చెకుముకి పరీక్ష నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమాన్ని పాఠశాలలోని సైన్సు ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు నిర్వహించారనీ జన విజ్ఞాన వేదిక తాలుక నాయకులు జగదీష్ ,జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ గారి పర్యవేక్షణ లో యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఆర్ మోహన్ బాబు జీ .రామాంజనేయులు పర్యవేక్షణలో భాగంగా నిర్వహించారని వారు ఈ సందర్భంగా తెలిపారు.



## పండుగలా 'పొలం పిలుస్తోంది'

**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలోని వంకరాజుకాలువ, నెమళ్లపల్లి రెవెన్యూ గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం పండుగలా జరుపుకున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ రైతులు సాగు చేస్తున్న పంటల స్థితిగతులను ఏఓ లీనావసుంధర పరిశీలించారు. ఆయా పంటలకు వచ్చిన తెగుళ్లు, దోమ పోటు నివారణకు ఏయే మందులు వినియోగించాలో తెలియజేశారు. వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటిస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరావు, వీఏఏ శ్రీకాంత్, ఏపీఎంఐపీ రామాంజనేయులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బైక్ దొంగలు అరెస్టు

### -8 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** బైకు దొంగలను బుధవారం తాడిపత్రి రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్లో బుధవారం విలేకరుల సమావేశంలో డీఎస్పీ రామకృష్ణుడు మాట్లాడుతూ వెంకటా పల్లి గ్రామం పొలం దగ్గర వెంకట ప్రసాద్ అనే వ్యక్తి బైక్ ను నాగరాజు అనే వ్యక్తి దొంగలిస్తుండగా బైక్ యజమాని వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. వెంటనే తాడిపత్రి రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి వారి సిబ్బందితో కలిసి నాగరాజు, వెంకటేశ్వర్ల బైక్ దొంగలను పట్టుకున్నట్లు తెలిపారు. వారిని విచారించగా మరో 8 బైకులు వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ రామకృష్ణుడు తెలిపారు. అలాగే రిమాండ్కు పంపుతున్నట్లు తెలిపారు.



## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

**గుత్తి, మేజర్ న్యూస్ :** పట్టణ సమీపంలోని యంయస్ డిగ్రి కళాశాల వద్ద గోపాల్ (55)బుధవారం రైలు క్రింద పడి అత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా... మండలంలోని అబ్బేదొడ్డి గ్రామానికి చేందిన గోపాల్ వ్యవసాయ కూలీ పని చేసుకుంటు జీవనం సాగిస్తున్నారన్నారు. గత కొంది కాలంగా కుటుంబ కలహలతో సతమతమవుతున్న అయన అత్మహత్య కు పాల్పడినట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు కూమారులు ఉన్నట్లు తెలిపారు. ఈ సంఘటన పై గుత్తి జీఆర్పి పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తామన్నారు.

## టొయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ విజేత పేరూరి లక్ష్మీ సహస్ర

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ప్రతిష్టాత్మకమైన 17వ టొయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ (టిడిసిఏసి) గ్లోబల్ పోటీ లో ఫైనలిస్టులలో ఒకరిగా ఆంధ్రప్రదేశ్ కు చెందిన యువ కళాకారిణి కుమారి పేరూరి లక్ష్మీ సహస్ర ఎంపికైనందుకు, టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) సంస్థ ఘనంగా సత్కరించింది. టొయోటా స్ మెమరీ కార్ పేరుతో ఆమె రూపొందించిన ఊహాత్మక సృష్టి, 90 దేశాలు, ప్రాంతాల నుంచి వచ్చిన 7,12,845 ఎంట్రీల నుండి ఎంపికైన టాప్ 26 ప్రపంచ ఫైనలిస్టులో ఒకరిగా ఆమెకు స్థానాన్ని సంపాదించింది. 12-15 ఏళ్ల విభాగంలో ఆమె సాధించిన అత్యుత్తమ విజయానికి గుర్తింపుగా, ఆమెకు యుఎస్ డి 3,000 బహుమతి లభించింది. నాలాంటి యువతకు ఇంత అద్భుతమైన వేదికను అందించినందుకు టయోటాకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు విద్యార్థిని పేరూరి లక్ష్మి పేర్కొన్నారు.




# జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలి..

### ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి పాతిరెడ్డి



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి పాతిరెడ్డి డిమాండ్ చేశారు. ఆత్మకూరు ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి జి. పాతిరెడ్డి ఉపాధ్యాయ సమస్యల గురించి మాట్లాడుతూ.. వెంటనే 117 జీవోని రద్దు చేసి ఉన్నత పాఠశాలలో విలీనమైన 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలలో కలపాలని, అన్ని యాజమాన్యాలలో నెలవారి పదోన్నతులు కల్పించాలని, 2018 నుండి డిఏ బకాయిలు చెల్లించాలన్నారు. 9, 10 వతరగతి హిందీ పాఠ్య పుస్తకాలలో కాఠిన్యత తగ్గించాలని, టీచర్ల ఉమ్మడి సర్వీస్ సమస్యను పరిష్కరించాలని, అనంతపురం జిల్లాలో, కోర్టు కేసుల కారణంగా పెండింగ్ లో ఉన్న ఆంగ్లం లో పదోన్నతులు కోర్టు కేసులు క్లియరెన్స్ చేయించి వెంటనే చేపట్టాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఏపీ టిఎఫ్ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడు ముందు ఉంటుందని తెలిపారు.అనంతరం నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కార్యదర్శి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కౌన్సిలర్ గురురాజ్, సీనియర్ నాయకులు గంగిరెడ్డి, రామాంజనేయులు, శ్రీనివాసమూర్తి, మల్లేష్ రెడ్డి, రవి కుమార్, డి.శ్రీనివాసులు, ఉమాదేవి, పార్వతీదేవి, సుజాత, పద్మావతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## కోనాపురం గ్రామంలో 'పొలం పిలుస్తోంది కార్యక్రమం'



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోనాపురం గ్రామం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మరియు అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్ మాట్లాడుతూ వివిధ పంటలలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించడం జరిగినది. వివిధ శాఖలలో ప్రభుత్వం ద్వారా ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించడం జరిగినది. పశు వైద్య అధికారి రమేష్ బాబు మాట్లాడుతూ పశువులకు మరియు గొర్రెలకు సరైన సమయంలో ఇవ్వాల్సిన టీకాల గురించి వివరించడం జరిగినది. గ్రామంలోని పశువులకు మరియు గొర్రెలకు డి వామింగ్ ఇంకా టీకాలు వేయడం జరిగినది. ఉద్యాన అధికారి కృష్ణ తేజ మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా వివిధ పథకాలకు సంబంధించిన రాయితీలను రైతులకు తెలియజేయడమైనది . ఎంఐ ఏఓ మల్లేష్ మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై అందించే డ్రిప్ మరియు స్ప్రింక్లర్ గురించి తెలియజేశారు. అనంతరం వివిధ పంటలను పొలాలను పరిశీలించి తగు సూచనలను ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ప్రతాప్, పురుషోత్తం, జయరాములు, ధనుంజయ, లక్ష్మీనారాయణ, అగ్రికల్చర్ అసిస్టెంట్ హనుమంతరాయుడు, వెటర్నరీ అసిస్టెంట్ సుదర్శన్ గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## రథానికి నిప్పంటించిన ఘటనను ఛేదించిన పోలీసులు

మొదటి పేజీ తరువాయి

పోలీసులు ఛేదించారు. అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు బొడి మల్ల ఈశ్వర్ రెడ్డిని అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ ఘటనపై విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఆయన మాటల్లోనే...23.09.2024 వ తేదీన అర్ధరాత్రి సమయంలో కనేకల్ మండలము హనకనహాళ్ గ్రామములో శ్రీరాముల వారి రథమును రథ మండపములో భద్రపరిచి ఉండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రథ మండపమునకు వేసిఉన్న తాళాలను పగులకొట్టారు. రథ మండపములోనికి ప్రవేశించి భద్రపరచి ఉన్న రథము పై పెట్రోల్/కిరోసిన్ పోసి నిప్పు పెట్టడం జరిగింది. వెనువెంటనే అర్ధరాత్రి 12:45 గంటల ప్రాంతంలో రథానికి పరిసరాలలో నివసించే గ్రామస్తులు గమనించి మిగతా గ్రామస్తుల సహాయముతో మంటలు ఆర్పడం జరిగినది. ఈ ప్రమాదంలో రథము ముందు భాగము కాలిపోయినది. దీనిపై కనేకల్ పోలీసు స్టేషన్ నందు క్రైమ్ నెంబర్131/2024 299, 326 (జీ) బి.ఎన్.ఎస్ యాక్ట్ గా 24.09.2024 వ తేదీన ఉదయము 9.00 గంటలకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనా స్థలంలో డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ ల యొక్క సేవలు కూడా వినియోగించకున్నాము. అంతపురము జిల్లా ఎస్పీ జగదీష్ , నేరస్థలమునకు విచ్చేసి పలు సూచనలు, సలహాలు ఇవ్వడము జరిగినది. ఆ మేరకు దర్యాప్తులో తేలడం ఏమనగా హనకనహాల్ గ్రామంలో శ్రీరాముల వారి రథాన్ని 2022 వ సంవత్సరము నందు హనకనహాల్ గ్రామస్తుడు ఎర్రిస్వామి రెడ్డి అన్నదమ్ములు సుమారుగా 20 లక్షల రూపాయలు వెచ్చించి రథాన్ని తయారు చేయడమైనది. ఈ రథము తయారు చేయు సమయంలో ఎర్రిస్వామి రెడ్డి కుటుంబ సభ్యులు గ్రామంలోని మరియు ఏ ఇతర గ్రామస్తుల యొక్క సహాయ సహకారాలు గాని చందాలు గాని తీసుకోకుండా వారి కుటుంబ సభ్యులే రథాన్ని స్వయంగా తయారు చేయించారు. తద్వారా గ్రామస్తుల మధ్యన విభేదాలు ఏర్పడ్డాయి. ఆ కారణంగా నిన్నటి దినము రథాన్ని కాల్చి వేయడం జరిగినది.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పరిశీలన.. సచివాలయంలో మొక్కలు నాటిన జనసేన, బిజెపి నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామ సచివాలయంలో సచివాలయ ఉద్యోగులతో కలిసి జనసేన మండల అధ్యక్షులు కాశంశెట్టి సుధీర్, బిజెపి మండల అధ్యక్షులు వన్నూరు స్వామి బుధవారం మొక్కలు నాటారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ చెట్లు పెంచడం వల్ల ప్రజలకు ఎంతో మంచిదని చెట్లను మనం రక్షిస్తే భవిష్యత్తులో ఆ చెట్లు మనకి ఎంతో భవిష్యత్తునిస్తాయని చెట్ల వలన ప్రకృతి పాడు కాకుండా ఉంటుందని తెలియజేశారు. అనంతరం మండల ప్రాథమిక పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనాన్ని పరిశీలించి పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసి, విద్యార్థులతో బోజన సదుపాయం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు సుధీర్, బిజెపి మండల అధ్యక్షులు వన్నూరుస్వామి, బీజేవైఎం మండల అధ్యక్షులు పూజారి మధు ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాజన్న, రఘురాములు తదితరులు పాల్గొన్నారు.



## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు నగరంలోని 14వ డివిజన్‌లో టీడీపీ నాయకులు చక్కా నాగేంద్ర ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అతికించారు. తెలుగుదేశం ప్రభుత్వం సారథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు బోయ రమణ, రంగాచారి, మాజీకార్పొరేటర్ సీసాల శ్రీనివాసులు, బాలాజీ, చక్కా గిరీష్, రాజు, గౌస్, కమల, శివాజీ, వెంకటలక్ష్మి, వరాలమ్మ పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు ఆశయం పూర్ టూ రిచ్ దిశగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అడుగులు

**నిరుపేద చిరు వ్యాపారస్తులకు తోపుడు బండ్లు పంపిణీ**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యా ణదుర్గం పట్టణం లోని ప్రజా వేదిక వద్ద నిరుపేద చిరు వ్యాపారస్తులకు తోపుడు బండ్లను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పంపిణీ చేశారు. దాదాపుగా రెండు లక్షలు విలువచేసే 10తోపుడు బండ్లను అందజేశారు. సందర్భంగా ఎమ్మె ల్యే అమిలినేని మాట్లాడుతూ కాలనీ విధుల్లో ప్రధాన రహదారులు మీదు గా తిరిగే చిరు వ్యాపారస్తులు ప్రతి రోజు తోపుడు బండ్లను అద్దెకు తీసుకు ని వ్యాపారం కొనసాగించే వారన్నారు. అందుకో సమే వారందరికీ ఉచిత ంగా తోపుడు బండ్లను ఇచ్చి వారిని ఆదుకోవాలని ఉద్దేశంతోనే పంపిణీ చేశామన్నారు. చిరు వ్యాపారస్తులు ఆర్థికంగా నిలదొక్కుకోవడం వల్ల వారి కుటుంబాలు బాగుపడతాయన్నారు. సీఎం చంద్రబాబు ఆశయ సాధన పూర్‌టురిచ్‌లో భాగంగా చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను అంద చేసినట్లు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు.

## పిహెచ్‌సి భవనాన్ని పరిశీలించిన తహశీల్దార్ షర్మిల

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలను తహసిల్దార్ షర్మిల, టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య బుధవారం పరిశీలించారు. మంగళవారం కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ బెలుగుప్ప తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా టిడిపి నాయకులు కలెక్టర్ కు తహసిల్దార్ కార్యాలయం చిన్నదిగా ఉందని, వర్షం వస్తే కారుతూ విధులకుఇబ్బందిగా ఉంటుందని కావున ఈ కార్యాలయాన్ని ప్రభుత్వ వైద్యశాల పాత భవనంలోకి మార్చాలంటూ కలెక్టర్ కు విన్నవించుకోవడంతో బుధవారం తహసిల్దార్ షర్మిల ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించారు. కలెక్టర్ కి నివేదిక పంపిస్తామని కలెక్టర్ నుంచి ఉత్తర్వులు వచ్చిన తరువాత తహసిల్దార్ కార్యాలయం ని ప్రభుత్వ వైద్యశాల పాత భవనంలోకి మారుస్తామని తహసిల్దార్ షర్మిల తెలిపారు, అనంతరం తహసిల్దార్ ప్రభుత్వ నూతన వైద్యశాలను స్థానిక,టిడిపి నాయకులు, ప్రభుత్వ వైద్య సిబ్బందితో పరిశీలించారు త్వరలోనే నూతన ప్రభుత్వ వైద్యశాలను ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ హుస్సేన్ పీరా, ఆర్ఐ నగేష్ బాబు, వైద్య సిబ్బంది వెంకటరమణ, విజయకుమార్, రాంబాబు, విఆర్వోలు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### వంకపోరం భూమిని ఆక్రమించి

# పేదలతో గుడిసెలు

**వేల రూపాయలు ఖర్చు పెట్టి గుడిసెలు, షెడ్ల నిర్మాణాలు**

- గుడిసెల్లో దళిత సంఘాల జెండాలు, బోర్డులు ఏర్పాటు
- వరదలు వస్తే గుడిసెలకు ముప్పే..
- భూములపై స్టేటస్ కో విధించిన హైకోర్టు
- హైకోర్టు తీర్పు మేరకు తదుపరి చర్యలు : తహశీల్దార్



షెడ్ల నిర్మాణం కోసం బండలు నాటుతున్న దృశ్యం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వాగు,వంకపోరం భూములను ఆక్రమించడం, ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్దం. అయితే అనంతపురము అర్బన్ పరిధిలోని రాజీవ్ కాలనీ పంచాయితీలోని నివాసయోగ్యం లేని వాగు,వంకపోరం భూములను ఆక్రమించి పేదలతో దళిత సంఘాల నాయకులు గుడిసెలు వేయించడం అనేక విమర్శలకు తావిస్తోంది. రాజీవ్ కాలనీలో పరిధిలోని సర్వే నెం.58-6, 59,92-1,93-1లో దాదాపు 10 ఎకరాల వంకపోరం భూమి ఉంది. ఈ భూముల్లో పలువురు దళిత సంఘాల నాయకులు కొన్ని నెలల క్రితం వందలాది పేదలతో గుడిసెలు వేయించారు. అయితే గుడిసెలు పక్కనే అనంతపురము నగరం నుంచే వచ్చే మురుగు నీరు వాగు కూడా ప్రవహిస్తోంది. పేద ప్రజలు కూడా నగరం చుట్టుపక్కనే స్థలం, విలువైన ప్రాంతం కావడంతో ఎంతో ఆశతో వేల రూపాయిలు వెచ్చించి వంకపోరం భూములతో దళిత సంఘాల నాయకుల పై నమ్మకంతో గుడిసెలు వేసుకుంటున్నారు. మరికొందరు ప్రజలు ఏకంగా బండలు నాటుకుని షెడ్ల నిర్మాణాలు కూడా చేపడుతున్నారు. అయితే రెవిన్యూ అధికారులు వంకపోరం భూముల్లో ఇళ్ల స్థలాలు వేయడకూదని దళిత సంఘాల నాయకులకు చెప్పడంతో, వారు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు కూడా ఈ స్థలంపై స్టేటస్ కో విధించింది. ఒకసారి కోర్టు స్టేటస్ కో విధించిన తరువాత ఆ స్థలములో ఎవరూ వెళ్లకూడదని అర్థం. అయితే కోర్టు తీర్పును దిక్కరించి కూడా వంక పోరం భూముల్లో గుడిసెలు, షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇది ఇలా ఉంటే వంక పోరం భూముల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన ప్రాంతాల్లో వరదలు వచ్చినప్పుడు ముంపునకు గురై ఇళ్ల మునిగిపోయి సర్వం కోల్పోతున్నారు. ఇటివలె విజయవాడ నగరంలో వరదలే ఒక ఉదాహరణ. అనంతపురము నగరంలోని కూడా రెండేళ్ల క్రితం వరదలతో నడిమికవంక, సోమనాథ్ నగర్ ప్రాంతాల్లో ఇళ్లు మునిగిపోయి తీవ్రంగా నష్టపోయారు. ఇలా నివాసానికి అనువుణగా లేని ప్రాంతాల్లో గుడిసెలు వేసుకుంటే నష్టపోయేది కూడా పేద ప్రజలే.



### హైకోర్టు తీర్పు మేరకు తదుపరి చర్యలు

రాజీవ్ కాలనీ పరిధిలోని వంకపోరం భూముల్లో వేసుకున్న గుడిసెల వివాదంపై కొందరు సంఘాల నాయకులు హైకోర్టుకు వెళ్లారు. హైకోర్టు ఆ స్థలముపై స్టేటస్ కో విధించింది. కోర్టు స్టేటస్ కో విధించిన తరువాత ఆ స్థలంలో వెళ్లకూడదు. హైకోర్టు ఆదేశాలను తాము పాటిస్తున్నాం. ఈనెల 28 హైకోర్టులో ఈ స్థలం వివాదం ఇయరింగ్‌కు రానుందని, అప్పుడు హైకోర్టు ఏ తీర్పు ఇస్తుందో... ఆ తీర్పును అనుగుణంగా తదుపరి చర్యలు ఉంటాయి.

**హరికుమార్,**
**తహశీల్దార్, అనంతపురము అర్బన్**




**ప్రవేశ పరీక్షలో 13 మార్కులు..**

## మెరిట్ లిస్ట్‌లో 18మార్కులు

▸▸ మొదటి పేజీ తరువాయి

వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భం గా మల్లికార్జున మాట్లాడుతూ.. నేను మా గ్రామంలో కూలీ పనులకు చేసుకుని జీవనం సాగిస్తానని. నా కుమా రుడు సొంత ఊరల్లోనే 4 తరగతి పూర్తయిందని, 5 వతరగతి అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష రాయించానని, అందులో 17 మార్కులు వచ్చాయన్నారు. అయితే ఐదవ తరగతి ప్రవేశ పరీక్షలో మాదిగ అభిషేక్, తండ్రి సత్యన్న అనే విద్యార్థి హాల్ టికెట్ ( 24016530) మార్కులు : 13 వచ్చాయని, జెండర్ ర్యాంకు 14070 వచ్చిందని.. అయితే డీసీవో సంతకం చేసిన మెరిట్ జాబితాలో మాత్రం అదే అభిషేక్ అనే విద్యార్థికి ప్రవేశ పరీక్షలు 18 మార్కులు వచ్చినట్లు చూపించారని, జెండర్ ర్యాంకు :9415 వచ్చినట్లు పొందుపరిచారన్నారు. ఇలా అనేక మంది మెరిట్ లేని విద్యార్థులకు అర్హులుగా మెరిట్ జాబితాలో తప్పుడు మార్కులు, తప్పుడు ర్యాంకులు వేసి సీట్లు ఇచ్చారంటే డీసీవో కార్యాలయ ఉద్యోగులు సీట్లు అమ్ముకుని నా కొడుకు లాంటి 17,18, మార్కులు వచ్చి ఎంతో పేదలకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సీటు కోసం మూడు నెలలుగా కార్యాలయం చుట్టు తిరుగుతున్నానని...తెలిసిన నాయకుల ద్వారా డీసీవోను కలస్తే తొలుత సీటు ఇస్తామని చెప్పి ఇప్పుడు లేదని చేతులెతేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డీసీవో చెప్పడంతో తప్పకుండా గురుకుల పాఠశా లలో సీటు వస్తుందని... మా సొంతూరు కోనాపురంలో నా కుమారుడు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో టిసి కూడా తీసుకువచ్చా నని... ఇప్పుడు డీసీవో సీటు లేదని చెప్పాడన్నారు. అటు సొంతూరు పాఠశాలలో టిసి తేవడంతో నా కుమారుడు అక్కడ పాఠశాలకు వెళ్లలేక... ఇక్కడ గురుకుల పాఠశాలలో సీటు రాక... నా కుమారుడు చదువుకు దూరమయ్యాడని ఆవేదన వ్యక్తం చేశాడు. చివరకు కలెక్టర్ అయిన న్యాయం చేస్తాడని చెప్పి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి వినతిపత్రం అందచేశానని... ఇప్పటికైనా నా కుమారుడు చదువుకు కలెక్టర్ న్యాయం చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. సీట్ల భర్తీ అర్హులకు అన్యాయంపై అన్ని ఆధారాలతో సహా జిల్లా కోర్టులో కేసు కూడా వేస్తానని మల్లికార్జున తెలియజేశారు.



DR.B.R.Ambedkar Gurukulams
BRAGCET-2024-25
Rank Card For 5th Class Admissions

| | | |
|---|---|---|
| Candidate ID : 24014289 | Aadhar Number: 604XXXXXX971 | DOB: 22-08-2014 |
| Gender: M | Father Name: M Mallikarjuna | Candidate Name: Madiga Abhisek |
| Caste: SC | Mobile Number: 8074740796 | Hallticket Number: 24014289 |

| Max Marks | Marks Obtained | Caste Rank | Gender Rank | Zone Rank(ZONE - 4) |
|---|---|---|---|---|
| 50 | 17 | 3672 | 10162 | 5905 |

17 మార్కులు వచ్చినా సీటు దక్కని విద్యార్థి ఎం.అబిషేక్, తండ్రి ఎం.మల్లికార్జున



జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు కుమారుడితో కలిసి వచ్చిన ఎం.మల్లికార్జున

## ఎస్సీ కాలనీలో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం

**చంద్రబాబు ప్రభుత్వం వంద రోజులలో రాష్ట్రం అన్ని విధాల ముందుకు**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** వందరోజుల చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంతో పాటు అన్ని విధాల ముందుకు సాగుతుందని టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున తెలిపారు, మండలంలోని స్థానిక ఎస్సీ కాలనీలో ఎంపీడీవో రామచంద్ర, పి ఆర్ ఎఈ సుధాకర్, పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, సచివాలయ సిబ్బందితో స్థానిక టిడిపి నాయకులు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు ప్రజలకు భరోసా కల్పించారు. ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం కరపత్రాలు పంపిణీ చేసి, స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు, వెంకట్ రెడ్డి, బై నే నారాయణస్వామి, వన్నూరు స్వామి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# లాభసాటి వ్యవసాయానికి బాటలు వేద్దాం

## – మంత్రి సవితమ్మ




పరిగి, మేజర్ న్యూస్ : పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం రైతన్నలకు లాభసాటి వ్యవసాయం చేసేందుకు బలమైన నిర్మాణం చేసి బాటలు వేద్దామని మంత్రి సవితమ్మ అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పరిగి మండలం విట్టాపల్లి గ్రామ సమీపంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ విస్తరణ అధికారి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి సవితమ్మ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వ్యవసాయ పథకాలు రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని రైతులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని క్షేత్ర స్థాయి సమస్యలు తక్షణమే పరిష్కారం అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అందరు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు అందుబాటులో ఉండి రైతుకు కావలసిన సమాచారాన్ని కావలసిన సాంకేతికతను ప్రభుత్వం ద్వారా పొలం రైతులకు సబ్సీడీ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేసే విధంగా అందుబాటులో ఉండి ఎల్లప్పుడూ రైతుల పక్షాన సహాయ సహకారాలు అందేలా చూడాలని తెలియచేసారు. వ్యవసాయ సంబంధిత సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే జిల్లా అధికారుల ద్వారా తక్షణమే పరిష్కారం చూపడం జరుగుతుందని అన్ని శాఖల అధికారులకు గ్రామస్థాయి అధికారులకి సూచనప్రాయంగా మంత్రి సవితమ్మ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గోవింద్ రెడ్డి, ఎక్స్ జడ్పీటీసీ సూర్యనారాయణ, సర్పంచ్ బాలాజీ, విట్టపల్లి సర్పంచ్ నాగభూషణ, అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# టెట్ మెటీరియల్‌ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కదిరి, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకం మెగా డీఎస్సీపై చేసిన సంగతి విధితమే. ఈ సందర్భంగా డీఎస్సీ రాసే అభ్యర్థులకు త్వరలో టెట్ పరీక్ష జరగనుంది. ఈ టెట్ పరీక్షకు సంబందించి శిక్షణ పొందుతున్న మైనార్టీ అభ్యర్థులకు బుధవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ టెట్ మెరిటియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగానే శిక్షణ పొందుతున్న 120 మంది అభ్యర్థులకు ఉచితంగానే పంపిణీ చేశారు. త్వరలో జరిగే టెట్ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించడానికి ఈ మెటిరియల్ ఎంతో గానో ఉపయోగ పడుతుందని, డీఎస్సీలో 20శాతం టెట్ వెయిటేజీ ప్రకటించడం జరిగిందని, ప్రతి అభ్యర్థి అత్యధిక మార్కులతో టెట్ ఉత్తీర్ణత సాధించాలని, ఆపై డీఎస్సీలో ఉద్యోగం సాధించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, అధ్యాపకులు మాలిక్,బాబా, అభ్యర్థులు పాల్గొన్నారు.

# భవిష్యత్ నిర్దేశకులు ఉపాధ్యాయులు

## – ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఉపాధ్యాయులంద రూ కలిసి కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్‌తో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు భవిష్యత్తు నిర్దేశకులని, సమాజంలో గురువులు పూజింపబడడం జరుగుతుందని, ఉపాధ్యాయుల అన్ని సమస్యలను సవన్మయంతో పరిష్క రించేందుకు కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులను ఇబ్బందులు పెట్టిన గత ప్రభుత్వం పతనం అవ్వడానికి ముఖ్య భూమిక పోషించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ప్రజలకు వ్యతిరేకంగా పాలకుల పరిపాలన సాగించడం వలన పలనానికి దారితీస్తుందనడానికి ఈ ఎన్నికలే నిదర్శనం అన్నారు. మీరు మా పార్టీపై చూపిన ప్రేమ ఆప్యాయత నమ్మ కాన్ని వమ్ము చేయ కుండా ఏ సమస్య వచ్చినా పరిష్కరించేం దుకు సిద్ధంగా ఉన్నా మన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ లలితమ్మ, ఎంఈఓ 2 కళ్యాణి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎన్ టి ఏ మురళి స్వామి, శివ శంకర, ఎస్టియు లక్ష్మీ ప్రసాద్, వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ ఖాజా ముద్దీన్, సంతోష్, ఏపీటీఎఫ్ రమేష్, రాజు, సిపిఎస్ నరసింహులు, ఎం టి ఎస్ సిద్ధారెడ్డి, సుబ్బరాయుడు సీనియర్ ఉపాధ్యా యులు పుల్లయ్య, సిద్ధారెడ్డి, ఉపాధ్యా యులు, ఎంఆర్సిసి సిబ్బంది జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార మహోత్సవంలో రాణినగర్ 4వ కేంద్రానికి మొదటి స్థానం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని జిల్లా కలెక్టరేట్ రెవెన్యూ భవన్లో పౌష్టికాహార మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో రాణి నగర్ 4 కేంద్రం ప్రథమ స్థానంలో నిలిచింది. పౌష్టికాహార మాసోత్సవంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక మేళాలో సిరి ధాన్యాలతో ఏర్పాటు చేసిన లడ్డు ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో రాణి నగర్ 4 కేంద్రం అంగన్వాడీ టీచర్ లక్ష్మీనరసమ్మకు ప్రత్యేకంగా బహుమతిని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పిడి శ్రీదేవి సిడిపిఓ లలితమ్మ చేతులమీదుగా ఆమె అవార్డు అందుకున్నారు. ప్రతి ఒక్కరూ ఇలా ప్రత్యేకమైన వంటకాలతో రుచికరమైన వంటకాన్ని చేసి సిరి ధాన్యాల పట్ల అవగాహన కల్పించాలని ఆమె పిలుపునిచ్చారు.

# పంచాయతీరాజ్ ఎస్సీగా బాధ్యతలు స్వీకరించిన జఖీర్ అస్లాం



అనంతపురం మేజర్ న్యూస్ : పంచాయతీరాజ్ ఎస్సీగా బుధవారం తన చాంబర్లో బాధ్యతలు స్వీకరించిన జఖీర్ అస్లాం.అనంతరం డిఈలు శ్రీరాములు , గురుమూర్తి, శ్రీనివాస్ మూర్తి, జేఈ మద్దిలేటి వారి సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు .

# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

## – జాయింట్ కలెక్టర్ వద్ద గోడు వెల్లబోసుకున్న కుమ్మర ఈశ్వరమ్మ రూ.లక్ష చెక్కు అందజేసిన జాయింట్ కలెక్టర్

**పామిడి, మేజర్ న్యూస్ :** రెవెన్యూ అధికారుల అవినీతి చీడకు బలైన రైతు కుమ్మర సూర్యనారాయణ(54) కుటుంబాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ బుధవారం రెవెన్యూ అధికారులతో కలిసి పరామర్శించారు. పట్టణంలోని బొద్రాయి వద్ద గల తన ఇంటికి వెళ్లి సంఘటనపై ఆరా తీశారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. గార్లదిన్నె మండలం బూదేడు రెవెన్యూ గ్రామంలోని సర్వేనెంబర్ 135-1లో 154 సెంట్లు భూమి ఉందన్నారు. ఆ భూమికి సంబంధించి పాసుపుస్తకం కోసం కార్యాలయం చుట్టూ పడిగాపులు కాస్తు కాళ్లరిగేలా తిరిగినా ఫలితం లేకుండా పోయింది. దీంతో జీవితంపై విరక్తి చెంది కలెక్టర్ కార్యాలంయలో ఆత్మహత్యకు ప్పాడ్డాడన్నారు. జిల్లా కేంద్రంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కుమృత సూర్య నారాయయణ మృతి చెందారు. విషయం తెలుసుకున్న జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఇంటికి ఇల్లి అనంతపురం ఆర్డీఓ వసంత కుమార్, తహసీల్దార్ శ్రీధర్ మూర్తితో కలిసి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో రూ. 1లక్ష చెక్కును అందజేశారు.



### అయ్యా. ఆదుకోండి..:

ఏళ్ల తరబడి చేసుకుంటున్న భూమికి పాసుపుస్తకం కోసం తహసీల్దార్ కార్యాలయ చుట్టూ తిరిగాము. వీఆర్వో డబ్బులు డిమాండ్ చేసినందు వల్లే తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని ఆ ఆవేదనకు గురై జీవితంపై విరక్తి చెంది తన భర్త కుమ్మర సూర్యనారాయణ ఆత్మహత్య చేసుకున్నాడని భార్య కుమ్మర ఈశ్వరమ్మ ఆవేదన వ్యక్తంచేసింది. ఎలాగైనా అయ్యా.. మీరే ఆదుకోవాలంటూ కన్నీరు మున్నీరుగా విలపించింది. ఉండడానికి ఇల్లు కూడా లేదు, ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనని గోడు వెళ్లబోసుకుంది. మీరే ఎలాగైనా అయ్యా.. ఆదుకోండంటూ ప్రాధేయపడింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏమేమి వస్తాయో అన్ని బెనిఫిట్స్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఆ భూమి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అమ్మను బాగా చూసుకోవాలని ఇద్దరు కుమారులకు జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అనం తపురం ఆర్డీఓ వసంతకుమార్, పామిడి, గార్లదిన్నె తహసీల్దార్లు శ్రీధర మూర్తి, ఈరమ్మ, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మినారాయణరెడ్డి, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు ఏ సమస్య వచ్చినా వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలి

## – పంటల తెగుళ్లపై ప్రతివారం అవగాహన కల్పించాలి – పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్ :** ప్రజలు ఏ సమస్య వచ్చినా.. వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండి సలహాలు, సూచనలు ఇవ్వాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆమె చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి పంచాయతీ చందమూరు వద్ద పొలాల్ని పరిశీలించారు. కంది, వేరుశనగ పంటను ఆమె పరిశీలించారు. అక్కడ తెగుళ్లు ఎక్కువగా ఉండటంతో వ్యవసాయ శాఖ అధికారులను ఆరా తీశారు. పంటకు ఇలాంటి పరిస్థితి ఉన్నప్పుడు తగిన సలహాలు సూచనలు ఇచ్చారా లేదా అని ఆరా తీశారు. మరోవైపు ఈ క్రాప్ నమోదు చేశారా.. అన్న అంశాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రైతులతో కూడా మాట్లాడారు. అధికారులు అందుబాటులో ఉంటున్నారా లేదా అని రైతులను ఆరా తీశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ప్రకృతి వైపరీతల కారణంగా ఇప్పటికే రైతులు చాలా నష్టపోతున్నారని... కానీ తెగుళ్లు ఇతర వాటి వల్ల పంట నష్టం జరిగితే అది పూర్తిగా అధికారుల వైఫల్యమేనన్నారు. ఎప్పటికప్పుడు పొలాలను పరిశీలిస్తూ.. రైతులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు అలా చేయకపోతే రైతులు వారు తోచిన మందులతో పిచికారి చేసి.. మరింత నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వారంలో రెండు రోజులపాటు రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎవరైనా రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, ఎంపీపీ అంకె అమరేంద్ర, ఈడిగ చెన్నకేశవ గౌడ్, వార్డ్ నెంబర్ నారాయణరెడ్డి, బెస్త నాగార్జున, కోళ్ల సూరి, ఫీల్డ్ అసిస్టెంట్ అంకె అక్కులప్ప తెదేపా నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రారంభమైన నియోజకవర్గ క్రీడా పోటీలు

**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు బుధవారం ఎస్జీఎఫ్ఐ నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా ఎంఈఓ రాజేశ్వరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వివిధ మండలాలకు సంబంధించిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బుధవారం జరిగిన స్పోర్ట్స్ నందు 100 మీటర్స్ దస్తగిరి, బత్తలపల్లి గర్ల్స్ హై స్కూల్ శాలిని జీవానంద బాలుర విభాగంలో కృష్ణ తేజ ఎం జె పి స్కూల్ జయంత్ ఎస్ పి సి ఎస్ స్కూల్ 800 మీటర్స్ నందు కే లాస్య రెడ్డి , 600 మీటర్స్ నందు ఆర్ అరవింద్, ఎం విక్రాంత్ హైజంప్ లో టీ హేమావతి పూజ శ్రీ లాంగ్ లెన్త్ లో ఏ విష్ణు కృష్ణ తేజ ప్రతిభ చూపగా వీరిని



జిల్లాస్థాయి సెలక్షన్లకు ఎంపిక చేసినట్లు పిడి నాగేంద్ర కోఆర్డినేటర్ పీడీలు రఘునాథరావు లచ్చి రాజశేఖర్ లాల్ భాష ప్రతాప్ తెలిపారు

# పరిటాల రవీంద్ర ఇండోర్ స్టేడియంలో క్రీడా పోటీలు..

**-విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి..**
**మండల టిడిపి నాయకులు.**



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని పరిటాల రవీంద్ర ఇండోర్ స్టేడియంలో బుధవారం రాప్తాడు నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, మండల టిడిపి నాయకులు క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలకు రామగిరి కనగానపల్లి చెన్నై కొత్తపల్లి మండలాల్లో ఉన్న అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మొదటిరోజు క్రీడా పోటీల్లో విద్యార్థులకు అథ్లెటిక్స్ పరుగు పందాలు, లాంగ్ జంప్, చెస్ వంటి క్రీడలను నిర్వహించారు. మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడల్లో కూడా బాగా రాణించాలని వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు. రెండో రోజు భాగంగా విద్యార్థులకు కబడ్డీ, కోకో ,వాలీబాల్ నిర్వహించబడునని వారు తెలిపారు. క్రీడా పోటీలకు మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, టిడిపి సీనియర్ నాయకుడు గుర్రం శ్రీనివాసులు, రాప్తాడు టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పేపర్ శ్రీనివాసులు, రైతు సంఘం అధ్యక్షుడు పూజారి అక్కులప్ప , విద్యా కమిటీ చైర్మన్ భగీరప్ప, కానుగులకుంట ముత్యాలప్ప, ఎల్ఐసి ఏజెంట్ సుబ్బరాయుడు, వివిధ పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం..

**- ప్రిన్సిపాల్ ప్రశాంతి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యం ఉంటుందని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రశాంతి తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛత హి సేవ ప్రోగ్రాం స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించి పదేళ్లు పూర్తైన సందర్భంగా స్వచ్ఛతా హి సేవా 9వ రోజు కార్యక్రమంలో భాగంగా ధర్మవరం బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల అందరితోనూ స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ చేయించడంతో పాటుగా కళాశాల ఆవరణంలో పురపాలక సిబ్బందితో కలసి కలుపు మొక్కలను తొలగించి, పరిశుభ్రం చేయడంతో పాటు "స్వభావ్ స్వచ్ఛత – సంస్కార్ స్వచ్ఛత" నినాదంతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అని కళాశాల ప్రిన్సిపాల్ వై. ప్రశాంతి మేడం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సి. కుళ్ళాయి రెడ్డి, అధ్యాపకులు పురపాలక కార్యాలయం శానిటరి ఇన్స్పెక్టర్ శ్యాంషన్, కేశవ, వార్డు శానిటేషన్ కార్యదర్శులు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల పక్షాన నిలిచిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం

**-కరపత్రాల పంపిణీలో ఇంటింటా టిడిపి ప్రచారం**

**–ధర్మవరం మేజర్ న్యూస్:** పేదల పక్షాన నిలుస్తూ 100 రోజుల్లోనే ప్రజల్లో అపార నమ్మకం కలగడం ఆనందంగా ఉందని 25వ వార్డు టిడిపి ఇన్చార్జి భీమనేని ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. పట్టణం లోని 25వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం కూటమిలోని టిడిపి నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన శ్రేణులు, సచివాలయ సిబ్బందిఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి స్టిక్కర్లను అతికించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో బాగంగా పించన్లపెంపు, అన్నాక్యాంటీన్లు, మెగా డీఎస్సీ, గ్రామాలలో సీసీరోడ్లు వంటి ఎన్నో కార్యక్రమాలను అమలుచేయడం జరిగిందనిప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన పట్ల ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారన్నారు. వచ్చే దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడానికి ఎన్ డి ఏ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లోని మిగిలిన పథకాలు కూడా త్వరలోనే ప్రవేశపెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నారన్నారు. త్వరలో ఉచిత బస్ ప్రయాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పేర్కొన్నారు.



## టిడిపి సీనియర్ నాయకుడి భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, ముత్యాలంపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, నసనకోట పంచాయతీ మాజీ సర్పంచ్, మాజీ స్టోర్ డీలర్ నారాయణప్ప అనారోగ్యంతో బుధవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ముత్యాలమ్మ పల్లి గ్రామంలోని వారి నివాసానికి స్థానిక మండల టీడీపీ నాయకులతో కలసి వెళ్లి వారి భౌతికకాయంపై తెలుగుదేశం పార్టీ జెండాను ఉంచి, పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, మండల కన్వీనర్ సుధాకర్ ,తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు తదితర టిడిపి కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## ధర్మవరం సబ్ రిజిస్ట్రార్ బాధ్యతల స్వీకరణ



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం సబ్ రిజిస్టర్ గా తాయన్న బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడపనిచేస్తున్న వెంకటరమణ అనంతపురంకు బదిలీ అయ్యారు. కణేకల్లు సబె రిజిస్ట్రార్గా పనిచేస్తున్న తాయన్న బదిలీపై ధర్మవరంకు వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈయనకు కార్యాలయ సిబ్బంది, రైటర్లు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందించి స్వాగతంపలికారు. అదేవిధంగా ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్లిన వెంకటరమణకు సిబ్బంది, రైటర్లు వీడ్కోలు పలికారు.

## మొక్కల సంరక్షణకు ఏర్పాటు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొని సెప్టెంబర్ 2న పెద్దమ్మ గుడి ముందు ఉన్న డివైడర్ పైమొక్కలను నాటారు. అయితే మొక్కలను పశువులు, కోతులు, మొక్కలు తినేయడం చేస్తున్నాడంతో తగు సంరక్షణ లేకపోవడంతో జనసేన మండల కన్వీనర్ జబీవుల్లా మొక్కలకు చుట్టూ చెక్క గోడ కట్టి మొక్కలను సంరక్షించారు. దీంతో కార్యకర్తలు నాయకులు చేసిన పనికి ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జబీవుల్లా, చంద్ర, మద్దిలేటి,ఆంజనేయులు, సతీష్, చిరంజీవి, ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకోవాలని ఎంఈఓ-1 రాజేశ్వరి తెలిపారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాలలో బుధవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలోసైన్స్ టాలెంట్ టెస్టును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని మూడనమ్మకాలను వదిలేయాలని సూచించారు. అనంతరం సైన్స్ టాలెంట్ టెస్టుకు సంబంధించిన పరీక్షా పత్రాలను విడుదల చేశారు. అదే విధంగా బీఎస్ఆర్ బాలికల ఉన్నతపాఠశాలలో కూడా సైన్స్ టాలెంట్ టెస్టును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు శైలజ,ఉమాపతి,జనవిజ్జన వేధిక జిల్లా ప్రధానకార్యదర్శి ఆదిశేషు, హిందీపండిట్ వేణుగోపాల్,ఉపాధ్యాయులు రామకృష్ణనాయక్, హరిశంకర్, గోవిందు, హరి, శ్రీనివాసులు, నాగరాజు, రఫిక్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 ప్రోగ్రాంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. పలు అంశాలపై చర్చించుకుని తీర్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీ టౌన్ కన్వీనర్ వడ్డే సూరి, మాజీ ఎంపిటిసి క్రిష్టప్ప, మండల ఉపాధ్యక్షుడు జి ఎన్ రమణ, బిఎన్ బాబు, చిరంజీవి, సుబ్బు, నటరాజ్, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛత మీ సేవతోనే.. సంపూర్ణ ఆరోగ్యం



అమడగూరు, మేజర్ న్యూస్: స్వచ్ఛత మీసేవ కార్యక్రమం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆర్డబ్ల్యూఎస్ మండల కోఆర్డినేటర్ ఆది నారాయణ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని చినగానపల్లి గ్రామ పంచాయతీలో స్వచ్ఛత మీ సేవపై గ్రామస్తులకు అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో (హ్యాండ్ వాష్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ ను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛత మీసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. స్వచ్ఛ భారత్ ను స్ఫూర్తిగా తీసుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా స్వచ్ఛత మీసేవ కార్యక్రమం ద్వారా 15 రోజులు పాటు మండలంలోని అన్ని గ్రామాలలో పరిసర పరిశుభ్రత పాటించేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడు తుందన్నారు. గ్రామాలలో ప్రజలు తమ ఇంటి పరిసరాలలో పరిశుభ్ర పాటించి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించాలన్నారు. అనంతరం టెలివిజన్ ద్వారా ప్రభుత్వం చేపట్టే స్వచ్ఛత మీ సేవపై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ శంకర, సరస్వతి, పంచాయతీ కార్యదర్శి నరేంద్ర,ఆర్డబ్ల్యూఎస్ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, పంచా యతీరాజ్ శాఖ, అధికారులు, వైద్య సిబ్బంది,ఆశ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూరు రోజుల పాలనపై ఇంటింటా కరపత్రాల పంపిణీ



నల్లమాడ, మేజర్ న్యూస్: తెలుగుదేశం ప్రభు త్వం అధికారం చేపట్టి నూరు రోజులు పూర్తయిన సందర్భంగా మండలంలోని కుటాలపల్లి గ్రామంలో ఆ పార్టీ నాయకులు ఇంటింటా తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ఇతర కార్యక్రమాలను వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిల సమన్వయంతో అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే పేదలకు ఇచ్చిన అనేక వాగ్దానంలో భాగంగా ఇప్పటివరకు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి ప్రజల ఆధారాభి మానాలను లభిస్తున్నట్లు తెలిపారు. రాబోవు కాలంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి ఇది మంచి ప్రభుత్వం అనే ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గన్రెడ్డి, మందలో శివారెడ్డి, హనుమంత్ రెడ్డి, క్షేత్ర సహాయ కులు మంజునాథ్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, గ్రామస్తులు, తెదేపా నాయకులు ఉన్నారు.

# విద్యుదాఘాతంతో 13 గొర్రెలు మృతి

## – ఆదుకోవాలని బాధితుడు వేడుకోలు



తలుపుల, మేజర్ న్యూస్ : గొర్రెల కోసం రేకుల షెడ్లుపై నుంచి వేసిన విద్యుత్ వైరు షార్ట్ సర్క్యూటై బుధవారం వేకువ జామున 13 గొర్రెలు మృతి చెందిన సంఘటన తలుపుల మండలం వేపమా నిపేట పంచాయతీ గంజివారిపల్లి ఎస్సీ కాలనీ ఘటన చోటు చేసుకుంది. వివరాలకు వెళ్తే.. గంజి వారి పల్లి ఎస్సీ కాల నీకి చెందిన గంగన్న తనకున్న 13 గొర్రెలను రోజువారి మేత మేపు కొని వచ్చి ఇంటి ఆవరణమునందు రేకుల షెడ్ నందు గొర్రెలు ఉండేవి అను కోకుండా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. గొర్రెల ఆస్తి నష్టం సుమారు 2 లక్షలు పైగా జరిగిందని వాపోయారు. గొర్రెలు మేపుకొని జీవనం సాగిస్తున్న జీవనో పాధి గొర్రెలు మృతి చెందిన తో కుటుంబ సభ్యులు బోరున వినిపిస్తున్నారు. ప్రభుత్వ ఆదుకోవా లని గంగన్న కుటుంబ సభ్యులు వేడుకుంటు న్నారు.

# దేవిరెడ్డిపల్లి గ్రామస్తులు సీడీపీవోకు ఫిర్యాదు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దేవిరెడ్డిపల్లి గ్రామస్తులు బుదవారం సిడీపీవో గంగరత్నమ్మ కు ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ దేవిరెడ్డిపల్లిలో అంగన్వాడీ హెల్పర్ గా పనిచేస్తున్నమౌలాబి యొక్క విద్యార్థత ధృవీకరణ పత్రాలు బోగస్ అని, వాటిని విచారించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాల న్నారు. ఇన్ని రోజులు నుండి ప్రభుత్వాన్ని మోసం చేస్తూ జీత భత్యాలు పొందుతున్న వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సిడిపివో గంగరత్నమ్మ స్పందిస్తూ.. సమస్యను ఉన్నత అధి కారులు దృష్టికి తీసుకువెళ్లి వారి అదేశాలు మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సర్పంచ్ హర్ష వర్ధన్ నాయుడు, బాబా పక్రుద్దిన్, బాదుల్లా సాబ్, మోహన్ రెడ్డి, శివరాం తో పాటు పలువురు ఉన్నారు.

# భూ హక్కు చట్టం రద్దుతో ప్రజలలో ఆనందం..

## – ఎమ్మెల్యే పల్లె సింధూర




**పుట్టపర్తి మేజర్ న్యూస్:** భూ హక్కు రక్షణ చట్టాన్ని చంద్రబాబు నాయుడు రద్దు చేయడంతో ప్రజల కళ్లలో ఆనందం కనిపిస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి లో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో జగన్ రెడ్డి రక్షణ చట్టాన్ని తెచ్చి రైతులలో అయోమయం సృష్టించారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు నాయుడు ఆ చట్టాన్ని రద్దు చేశారన్నారు. దీపావళి నుంచి మహిళలకు ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు పంపిణీ జరుగుతుందని, టీడీపీ కూటమి ప్రభుత్వం రాకతో ఏపి లో రూపురేఖలు మారుతున్నాయన్నారు. గత ఐదేళ్ల లో జగన్ చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని నిలదీశారు. టీడీపీ అధికారంలోకి రాగానే రాజధాని అమరావతికి ముందడుగు పడిందన్నారు. కేంద్రం సహకారంతో పోలవరం, అమరావతి నిర్మాణానికి నిధులు విడుదల కానున్నాయని,నారా లోకేష్ చొరవతో అతి త్వరలో రాష్ట్రంలో ఎచ్ సి ఎల్ కంపెనీ రాకతో 15 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేసి తీరుతాం అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే పంచాయతీలకు 1452 కోట్లు మంజూరు చేసి పంచాయతీలకు ప్రాణం పోశారని, జగరాజుపల్లి పంచాయతీ లో బీసీ కాలని నుంచి ఎస్సీ కాలనీ వరకు రూ.5.50 లక్షలతో సీసీ రహదారి నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు. పుట్టపర్తి మండలంలో సీసీ రోడ్లు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా రూ.3కోట్లు మంజూరు అయ్యాయని,కప్పల బండ పంచాయతీలో ఇండస్ట్రియల్ పార్క్ తరహాలో మరో కొన్ని పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ చేయాలని రెవిన్యూ అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర సూచించారు. అనంతరంమాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలోని 195 చెరువులను కృష్ణాజలాలతో నింపి తీరుతాం అన్నారు.

# లేపాక్షి, కొండూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం



హిందూపురం మేజర్ న్యూస్:–లేపాక్షి మండల పరిధిలోని కొండూరు రైతు సేవ కేంద్రం అదేవిధంగా లేపాక్షి 3 రైతు సేవ కేంద్రం నందు బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కొండూరు రైతు సేవ కేంద్రం నందు సర్పంచ్ సిద్దు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాసరెడ్డి,మండల వ్యవసాయ శాఖ అదికారిని శ్రీలత, సిరికల్చర్ ఆఫీసర్ చంద్రమోహన్, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొనడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రసానికి ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రియ ఎరువులను ఉపయోగించి నాణ్యమైన అధిక దిగుబడిని సాధించాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ జయంతి



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని లక్ష్మీపురం శక్తి కేంద్రం 73వ పోలింగ్ బూత్ నందు బుధవారం భారతీయ జనసంఘ్ పూర్వ అధ్యక్షులు ఏకాత్మత మానవతా వాద సిద్ధాంత కర్త పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ 108వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీన దయాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు తిరుపతి జిల్లా ఇంచార్జ్ పి డి పార్థసారథి మాట్లాడుతూ జీవించినది కొద్ది కాలమైన భారత రాజకీయాలపై వారు చెరగని ముద్ర వేశారని అంత్యోదయ లక్ష్యంగా దేశంలోని చివరి అట్టడుగు వర్గాల వరకు సంక్షేమ ఫలాలు అందాలని ఆకాంక్షించారని అందుకు అనుగుణముగానే ప్రస్తుత భారత ప్రధాని నరేంద్ర మోదీ పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు నాగేష్ , ,తెలుగుదేశం నాయకులు లింగప్ప, బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ ,వెంకటరామిరెడ్డి ,కుమార్, నరసింహులు, మంజునాథ్ ,తేజ పాల్గొన్నారు.

# వికసించిన బ్రహ్మకమలాలు



అమడగూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని రెడ్డిస్ హెూటల్ యజమాని అంజనమ్మ పెరటి తోటలో మంగళవారం రాత్రి బ్రహ్మ కమలాలు వికసించాయి. సాధారణంగా బ్రహ్మ కమలాలు రెండు లేదా మూడు పువ్వులు పూస్తా యని అయితే అంజనమ్మ పెరటి తోటలో 30 నుంచి 40 బ్రహ్మ కమలాలు ఒకేసారి వికసించడంతో అంజనమ్మ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలుని ర్వహించారు. బ్రహ్మ కమలాలను చూసేందుకు ప్రజలు సైతం పూజలు నిర్వహించారు. అంజనమ్మ పెంచుకుంటున్న చెట్టుకు ఒకేసారి 20 పుష్పాలు వికసించడం చూపరులను సైతం ఆకట్టుకుంది.

# ఉపాధిహామీ రోడ్డు పనుల ఆటంకంపై తహశీల్దార్ పరిశీలన



**నల్లమాడ, మేజర్ న్యూస్:** మండలంలోని కొట్టా లపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా కుటాలపల్లి తాండా నుంచి అక్క దేవతల దేవాలయం వరకు రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడం జరిగింది. అయితే కొంతమంది రైతులు రోడ్డు వేయ డానికి ఆటంకం కల్పించడంతో రైతుల ఫిర్యాదు మేరకు తహసీల్దార్ రంగ నాయకులు, రెవెన్యూ సిబ్బంది బుధవారం గ్రామాన్ని సందర్శించి రోడ్డు నిర్మాణం చేపట్టే ప్రాంతాన్ని పరిశీలించారు. ఆపై రైతులతో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి ఎటువంటి ఆటంకాలు కల్పించవద్దని రైతులందరూ సహకరించాలని తహ సీల్దార్ సూచించారు. మంద నుంచి 14 అడుగుల వెడల్పుతో రైతుల భూముల్లో రోడ్డు వేయడానికి అందరూ సహకరించి రోడ్డు నిర్మాణం చేపట్ట కుంటే గ్రామస్తులకు అన్ని సౌకర్యాలు కల్పించుకునేందుకు అవకాశం ఉంటుంద న్నారు. దీంతో రైతు లందరూ సమ్మతించి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు అంగీకరించినట్లు గ్రామస్తులు తహసిల్దార్ తెలిపారు. తహసీల్దార్ తో పాటు గ్రామస్తులు తెదేపా నాయకులు గన్ రెడ్డి, హనుమంత్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ మంజు నాథ్ రెడ్డి, యువ నాయకుడు శివారెడ్డి, డి.సోమశేఖర్ రెడ్డి, ఎ .బాలకృష్ణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్ బాలు నాయక్, వీఆర్వో శారదాబాయి, గ్రామ ప్రజలు ఉన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి : ఎంపి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మరియు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మి నారాయణ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం నగర డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.పి అంబిక లక్ష్మి నారాయణ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారు ఆరోగ్యంగా ఉండేందుకు సమయం కేటాయించాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే వారి ఇల్లు, కుటుంబం ఆరోగ్యంగా ఉంటాయన్నారు. అందరికీ పోషకా హారం అందేలా చూడాలని, ఆరోగ్యకరమైన, ప్రకాశవంతమైన ఆంధ్రప్ర దేశ్, భారతదేశం కోసం ముందుకు నడవాలన్నారు. అనంతరం సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూ హిం "సీమంతాల కార్యక్రమం, చిన్న పిల్లలకు అన్న ప్రసాన కార్యక్రమం నిర్వహించారు. గర్భిని మహిళలందరికి సుఖ ప్రసవం జరిగి ఆరోగ్య వంతమైన పిల్లలకు జన్మనివ్వాలని ఆశీర్వదించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ మాతృత్వం అనేది సృష్టి లోని ప్రతి మహిళకు భగవంతుడు ఇచ్చిన వరం అని ఈ సమయంలో పౌష్టిక ఆహారం తీసుకొని చక్కని పిల్లలకు జన్మ నివ్వాలని ఆశీర్వదించి చీర, జాకెట్, పిండి పదార్థాలు, పండ్లు,పసుపు కుంకుమలను ఆమె అందించారు. అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న మాట్లాడుతూ పౌష్టిక మాసోత్సవాలు కేవలం ఒక నెల మాత్రం కాదని,ఇది మన నిత్య జీవితం లో భాగం కావాలని మహిళలు ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రాలు ద్వార అందే పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఇటువంటి సీమంతం, అన్న ప్రసన కార్యక్రమం నిర్వహించిన సాయి ట్రస్ట్ ను ఆమె అభినందించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ మాతృత్వం అనేది గొప్ప వరం అని ఆరోగ్య కరమైన పిల్లల ద్వార నే దేశ భవిష్యత్తు ఉంటుందని మహిళలు కుటుంబం లో అడ,మగ అని తారతమ్యం చుపికుండా పిల్లలకు పెంచాలని ఆయన కోరారు. సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లడుతూ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సంవత్సరాలు సాంప్రదాయ పద్ధతి లో సీమంతం కార్యక్రమ నిర్వహిస్తున్నామని ఈసారి రెండు తెలుగు రాష్ట్రాలలో ఎక్కడ జరగని విధంగా మెగా, మేడి ఆకు,దర్భ పుల్లలతో వేదపండితులు బాలాజీ శర్మ ఆధ్వర్యంలో ఆశీర్వచనం, దిష్టి తీసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి శ్రీదేవి,సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర, నారాయణ నాయక్, మాతృ మండలి సభ్యులు పద్మలత,నాగలక్ష్మి,పద్మజ, సిడిపివోలు, నోడల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ఐసిపిఎస్, చైల్డ్ లైన్, ఓఎస్సి సిబ్బంది, గర్భిణీలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**– ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజు**



**మడకశిర, మేజర్, న్యూస్:** రాష్ట్ర ప్రజల అభివృద్ధి ,సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక ఎమ్మెల్యే రాజు తెలిపారు.స్థానిక పట్టణంలోని బుధవారం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఇది మంచి కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే రాజు,కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల హాజరయ్యారు. డాక్టర్ అంబేద్కర్ , ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు స్థానిక పట్టణ ప్రజలు పూలతో ఘనంగా స్వాగతించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, గత వైసిపి రాక్షస పాలనలో అన్నా క్యాంటీన్లను రద్దుచేసి పేదల కడుపు కొడితే ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లను ప్రారంభించి పేదల కడుపు నింపామని ఆయన తెలిపారు. పట్టణంలో ఇంటింటికీ వారు తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వారు వివరించారు వివరించారు. అదేవిధంగాదీపావళి నుంచి అర్హులైన మహిళలందరికీ గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని వారు తెలిపారు. మడకశిర పట్టణంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు కొళాయిలు ఏర్పాటు చేయించామని వారు తెలిపారు..అభివృద్ధిలో వెనుకబడిన మడకశిర ప్రాంతాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు తెలిపారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు వివిధ బ్యాంకుల ద్వారా రుణాలను అందించే చెక్కు ను వారు ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ లింక్ రోడ్ పనులపై ప్రత్యేక దృష్టి

**– జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ**



**అనంతపురం, మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని ఎన్.హెచ్.42 అర్బన్ లింక్ రోడ్ పనులు త్వరితగతిన చేపట్టేలా ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షుడు షకీల్ షఫీ, ముస్లిం మత పెద్దలు బుధవారం నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ఎన్.హెచ్.42 అర్బన్ లింక్ రోడ్ పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ఎన్.హెచ్.42 అర్బన్ లింక్ రోడ్ కు సంబంధించి నమాజ్ కట్టా మసీద్ మరియు నితిన్ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో ఎంత మేరకు భూసేకరణకు భూములు వెళ్తున్నాయో మరియు రోడ్డు అలైన్మెంట్ ను జెసి పరిశీలించారు. నగరంలోని కిలో మీటర్0.000 నుండి 9.2000 వరకు ఎన్.హెచ్.42 యొక్క అర్బన్ లింక్‌లో రహదారి విస్తరణకు సంబంధించి ఇందులో సర్వే నెంబరు.1947/18, విస్తీర్ణం 12.761 సెంట్లు , సర్వే నంబర్.2022/3A2, షాపింగ్ కాంప్లెక్స్‌తో కూడిన 7.334 సెంట్లు సప్తగిరి సర్కిల్‌లోని ఈద్గా మసీదు (నమాజ్ కట్టా మసీదు)ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వసంతబాబు, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, తహసీల్దార్ హరికుమార్, నేషనల్ హైవేస్ అధికారులు పాల్గొన్నారు.

# రైతు మృతి సంఘటనలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించలేదు

**– ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టరేట్ ఆవరణలో గత సోమవారం ఆత్మహత్యయత్నానికి పాల్పడిన రైతు కే సూర్యనారాయణ కు అందించిన వైద్య సేవలలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించలేదని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం ప్రత్యేకంగా మీడియాతో మాట్లాడారు. ఈ అంశానికి సంబంధించి అతనికి మెరుగైన వైద్య సేవలను అందించామని సూచించారు. వైద్య సేవలకు సంబంధించి ఎలాంటి అలసత్వం ప్రదర్శించలేదని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిక అందించమని సూచించామని తెలిపారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కొత్తచెరువు, కళ్యాణదుర్గం, కుందుర్పి
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల


# ఈ నెల 27న పుట్టపర్తిలో ప్రపంచ పర్యాటక దినోత్సవం

**– కలెక్టర్ టీఎస్ చేతన్**



పుట్టపర్తి మేజర్ న్యూస్ : ఈనెల 27వ తేదీన లేపాక్షిలో నిర్వహించవలసిన పర్యాటక రంగ వేడుకలను వాతావరణం అనుకూలంగా లేనందున ప్రత్యమ్నయంగా పుట్టపర్తిలో నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. పట్టణంలోని సాయి ఆరామంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లుచే యాలని జిల్లా టూరిజం అధికారులను ఆదేశించారు.ఈనెల 27 న సాయంత్రం 5 గంటలకు జిల్లాలోని వివిధ కళాకారుల చేత సాంస్కృతి కార్యక్రమాలు మరియు తోలుబొమ్మలాట ప్రదర్శనలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, పై కార్యక్రమాలకు జిల్లా అధికారులు అందరూ కుటుంబ సభ్యులతో హాజరు కావాలని జిల్లా పర్యాటక శాఖ తరపున జిల్లా టూరిజం కౌన్సిల్ తరపున ఆహ్వానించడం జరుగుతుందన్నారు. సత్యసాయి జిల్లాలో పర్యాటక ప్రదేశాలను మరింత విస్తృత ప్రచారం చేస్తూ పర్యాటకలను ఆకర్షించే విధంగా జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలన్నింటినీ ఒక బోర్డు రూపంలో పర్యాటక ప్రదేశాల్లోపెట్టాలని జిల్లా టూరిజం అధికారులకు కలెక్టర్ సూచించారు.

# నేడు జేఆర్ సిల్క్ ఫ్యాక్టరీ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

**-చేనేత కార్మిక సంఘం**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం మండల పరిధిలోని వేల్పుమడుగు క్రాస్ వద్ద ఉన్న జే ఆర్ సిల్క్స్ ఫ్యాక్టరీ దగ్గర గురువారం ఉదయం 10 గంటలకు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధర్నాకు చేనేత కార్మికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలోని గీతా నగర్ లో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, అధ్యక్షులు మాదవస్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘం, ఏఐటీయూ అనుబంధం, సిఐటియు అనుబంధ సంఘాలు, అన్ని ప్రజా సంఘాలు పాల్గొంటారని తెలిపారు. ఈ ధర్నా యొక్క ఉద్దేశం మన పరిశ్రమలు కాపాడడానికి, మన చేనేత కార్మికులు ఆకలి చావులు, ఆత్మహత్యలు నివారించడానికి జరిగేటటువంటి ఈ ధర్నాలో ప్రతి ఒక్క చేనేత కార్మికుడు పాల్గొని, విజయవంతం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి బాలాజీ, జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, సిహెచ్. భాష, జీవి రమణ, మోహన్, చేనేత పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు వెంకటస్వామి, ఆదినారాయణ, రవికుమార్, రమణ, వెంకటస్వామి, ఆదినారాయణ, ఖాదర్ బాషా, శ్రీధర్, శ్రీనివాసులు, కొండ , అధిక సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# జేఆర్ సిల్క్ ఫ్యాక్టరీ వద్ద ధర్నాను విజయవంతం చేయండి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల చేనేత కార్మికులకు చేనేత సోదరులకు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్మవరంలో గురువారం జేఆర్ సిల్క్స్ వద్దా జరుగు ధర్నా విజయవంతం చేయండి అంటూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు. సహాయ కార్యదర్శి బుగూడే మాధవస్వామి, పిల్లల నాగేశ్వరరావు, గొట్టుముక్కల బాలాజీలు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనాదిగా వస్తున్న వ్యవసాయం తరువాత దేశంలో రెండవ అతిపెద్ద పరిశ్రమ అయినటువంటి చేనేతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నది ఈ చేనేత పరిశ్రమ దశాబ్దాల కాలం నుండి తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టబడిందని, ఇందుకు నిర్లక్ష్యం వహిస్తున్న పాలకులు అవలంబిస్తున్న విధానాలు కారణమని అన్నారు. 11రకాల రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకుండా పవర్లు మగ్గాలకు అనుమతి ఇచ్చి వాటిపైన చెకప్ లేని కారణంగా ఈ రోజున చేనేత తీవ్రమైన సంక్షోభంలో ఉంది. ఇది చాలదన్నట్లు ధర్మవరం పట్టణంలో జేఆర్ సిల్క్ యజమాని జెట్లూమ్ తీసుకొచ్చి మరింత సంక్షోభలకు నెట్టి చేనేత కార్మికులు ఆకలి చావులకు ఆత్మహత్యలకు గురవుతున్నారు. ఈ సంక్షోభాన్ని నివారించాలంటే ధర్మవరం పట్టణంలో ఎన్ఫోర్స్మెంట్ ఆఫీస్ తీసుకొచ్చి నిత్యం ఎంక్వయిరీ చేసి రిజర్వేషన్ ఆక్ట్ ను అమలు చేయకుండా ఉన్న యజమానుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అలాగే చేనేత యాక్టి 2019 అలాగే ఫ్యాక్టరీలో చట్టం 1948 కార్మికుల చట్టం వీటన్నిటిని స్థానికంగా ఒక ఫ్యాక్టరీ పెట్టినప్పుడు ఆ ఫ్యాక్టరీలో 75% మంది స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని నిబంధన ఉన్నప్పటికీ జేఆర్ యజమాని కలకత్తా నుండి ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి కార్మికులతో పనిచేపిస్తున్నారు స్థానికంగా చేనేత కార్మికులు పనులు కోల్పోయిన పరిస్థితి దాపురించింది చట్టాన్ని రిజర్వేషన్ ఉల్లంఘించి చేనేత పరిశ్రమ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతున్న కారణంగా నేడు జరుగు ధర్నాను జయప్రదం చేసి పాలకులకు అధికారులకు కళ్ళు తెరిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ బాలస్వామి, చేనేత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, సోమందేపల్లి మండల అధ్యక్షుడు ఈశ్వరప్ప, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అకౌంటెంట్ మధుపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

**- ప్రజా సంఘాలు డిమాండ్**




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మధు యుడిసి పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు ఆరోగ్య కేంద్రం వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమందేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రంగప్ప అధ్యక్షతన పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ సోమందేపల్లి ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం గ్రామీణ ప్రాంతంతో ముడిపడి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి నిత్యం వందలాది మంది రోజువారి వ్యవసాయ కూలీలు , రైతులు, పేదలు రోగాల బారిన ప్రభుత్వ వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం జరుగుతుంది అన్నారు. పలు సందర్భాలలో యుడిసి మధు రోగుల పట్ల ప్రవర్తిస్తున్న తీరు, దురుసుతనం, అహంకార పూరితమైన వైఖరి నిరసన తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. శాఖాపరంగా అవసరమైన చర్యల కోసం ఉన్నతాధికారులకు నివేదించి తక్షణం సస్పెన్షన్ చేయాలని రాతపూర్వకంగా మండల వైద్యాధికారులు హరి కుమార్, ఓంకార్ దృష్టికి నిరసన ద్వారా తీసుకెళ్లారు. స్పందించిన మండల వైద్యాధికారి హరి మాట్లాడుతూ కచ్చితంగా వచ్చిన అభ్యంతరాల మీద ఉన్నతాధికారులకు నివేదించి తదుపరి చర్యలు చేపడతామని ప్రజాసంఘాల నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నార్శింపల్లి ఆంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజక వర్గం కన్వీనర్ కొండా వెంకటేశ్యులు, జిల్లా కమిటీ సభ్యులు నాగభూషణం, రవి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, చేనేత కార్మిక సంఘం నాయకులు లక్ష్మీనారాయణ వార్డు మెంబర్ వెంకటేశ్వర్లు, కుమ్మర కిష్టప్ప, కల్లు గీత కార్మిక సంఘం రామకృష్ణ, ఈడిగ నాగరాజు, స్థానికులు వలి, మధు, నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ధర్మవరానికి మంత్రి సత్యకుమార్ రాక

**-నాలుగు రోజుల పాటు పలు కార్యక్రమాలలో పాల్గొననున్న మంత్రి**



ధర్మవరం మేజర్ న్యూస్: రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ ధర్మవరంలో నాలుగు రోజుల పాటు జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని బీజేపీ నాయకులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రిలో గురువారం ఉదయం 10గంటలకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అదేవిదంగా 27న శుక్రవారం ఉదయ 10గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో అభివృద్ధిపై ప్రభుత్వ అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో పాల్గొంటారని, 28న ఎన్డీఏ కార్యాలయంలో పారిశు ద్యకార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం, మధ్యాహ్నం 3గంటలకు మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం, 4గంటలకు పీటీ కాలనీలో మన ఇళ్లు మనగౌరవం కార్యక్రమాలు ఉంటాయన్నారు. 29న ఆదివారం ఉదయం 9-30గంటల నుండి 10-30గంటల వరకు ధర్మవరం విష్ణుప్రియ రెసిడెన్సీలో ఐఎంఏ ఏపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొంటారన్నారు.

## ఆటో కార్మికులపై వేధింపులు ఆపాలి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఆటో కార్మికులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెదపల్లి బాబా హాజరై మాట్లాడుతూ ఆటో కార్మికులపై ఆర్టీవో, పోలీసులు వేధింపులు ఆపాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రవాణా రంగాన్ని ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పన్నుతుంది. వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు, లైసెన్స్ లో మంజూరు చేసి అధికారాన్ని ప్రైవేటు ఏజెన్సులకు అప్పచెప్పడం సరైంది కాదని ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరించాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, సిఐటియు మండల నాయకులు రాజగోపాల్, చేనేత కార్మిక సంఘం నాయకులు నారాయణస్వామి, చాంద్ బాషా, గంగరాజు, బాబు, ఆటో కార్మికులు మారుతి, ఈశ్వర్, జాబి తదితరులు పాల్గొన్నారు.

## శంకరనారాయణ నాయకత్వాన్ని బలపరుద్దాం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోనీ ఎంపీపీ గంగమ్మ వెంక టరత్నం మాజీ మండల కన్వీనర్ నారా యణరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వైసిపి నాయకుల సమావేశం నిర్వహించి మాజీ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనా రాయణ నాయకత్వాన్ని బలపరుద్దామంటూ పిలుపు నిచ్చారు. బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు మాట్లాడుతూ పెనుకొండ నియోజ కవర్గంలో వైసిపి జెండా ఎగరాలంటే మంచి నాయకత్వం అవసరమని 2014 ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో పోటీ చేసిన శంకర నారాయణను సమన్వయకర్తగా ఎంపిక చేయాలని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తమ అభిప్రాయాన్ని తీసుకువెళ్లాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. మాల గుండ్ల శంకర్ నారాయణ ఎన్నికల తర్వాత కూడా నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన గడపగడపకు ప్రతి కార్యకర్త ఇంటికి వెళ్లి అందరినీ కలుపుకొని కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ 2019 ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి సహకారంతో విజయం సాధించడం జరిగిందని 2024 ఎన్నికలలో అనివార్య కారణాలవల్ల అభ్యర్థి మారడంతో పార్టీ ఓడి పోవడం జరిగిందని మళ్లీ వైసిపి జెండా ఎగరాలంటే మాల గుండ్ల శంకర నారాయణ నాయకత్వం ఉండాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాళ్‌కు ఘన నివాళులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు పురస్కరించుకొని 15 రోజులు సేవ పక్వాడ్ కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా బుధవారం పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలంలో శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ నాయకత్వంలో పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జన సంఘం వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా పూలమాలవేసి వారికి ఘన నివాళులర్పించడం జరిగింది. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశలను కొనసాగించాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, నాగరాజు, బాలకృష్ణ, బోయ లక్ష్మీనారాయణ, వెంకటాచలం, షబ్బీర్, లక్ష్మీనరసి, శంకర్, గుంటిపల్లి చంద్ర చుండూరు, వాండ్లపల్లి వెంకటేష్, ముంతాజ్, లక్ష్మీదేవి, రామాంజనమ్మ, కాటేపల్లి అశ్విత, అశోక్, మాచర్ల హరీష్, లక్ష్మీపతి, ఫోటో స్టూడియో హరికృష్ణ, కళ్యాణ్ కుమార్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.





# ఆగిన ఇంటి నిర్మాణ పనులు ... గడువులోపు పూర్తి చేయాలి

## లబ్ధిదారులకు అధికారుల సూచన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో ప్రభుత్వం నుంచి ఇల్లు మంజూరైన లబ్ధిదారులు పలు దశల్లో ఆగి ఉన్న తమ ఇంటి నిర్మాణాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని లేఅవుట్ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వో, సచివాలయ ఇంజనీరింగ్ సహాయకులకు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా తహశీల్దార్ ఎస్. మహబూబ్ బాషా, మండల విస్తరణ అధికారి పోసా చంద్రమౌళి, హౌసింగ్ డి. ఈ హనుమప్ప, ఏఈ అశ్వర్థ నారాయణ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వో, ఇంజనీరింగ్ సహాయకులకు ఇంటి నిర్మాణాల పురోగతిపై దిశా నిర్దేశం చేశారు. లబ్ధిదారులు ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి నిర్మాణ పనులను పూర్తి చేయకుండా బి.ఎల్, ఆర్.ఎల్,ఆర్.సి దశల్లో నిలిపి వేసినట్లు గుర్తు చేశారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనుల్లో వేగం పెంచేలా వారిలో అవగాహన పెంచాలని తెలిపారు. బి. ఎల్ దశలో ఉన్న ఇంటి నిర్మాణాలను 2025 మార్చి లోపు పూర్తి చేసుకోవాలని చెప్పారు. ఆర్.ఎల్,ఆర్.సి దశల్లో ఆగిపోయిన నిర్మాణాలను లబ్ధిదారులు 2024 అక్టోబర్ నెలలోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. సిబ్బంది ఆగిపోయిన నిర్మాణ పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేసుకు నేలా చర్యలు చేపట్టాలన్నారు. గడువులోపు ఇంటి నిర్మాణాలు పూర్తి కాకపోతే వాటికి మంజూరైన నిధులు ప్రభుత్వం నిలిపివేస్తుందని వెల్లడించారు. 2024 సెప్టెంబర్ 28 వ తేదీ మండల వ్యాప్తంగా అన్ని లే అవుట్ లలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వో, ఇంజనీరింగ్ సహాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు హాజరయ్యే విధంగా వారిని ఆహ్వానించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి హెచ్.ఈశ్వరప్ప, మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వో, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

### ఉరగాద్రి చౌడేశ్వరి ఆలయంలో...

# దసరా శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ

## ఉరగాద్రి శ్రీ చౌడేశ్వరి ఆలయ చైర్మన్, ఫౌండర్ అండ్ ట్రస్టీ కొత్త శరత్ చేతుల మీదుగా పోస్టర్ల విడుదల



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దేవాంగుల కులదైవం ఉరగాద్రి శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్లను ఆలయ చైర్మన్ ఫౌండర్ అండ్ ట్రస్టీ కొత్త శరత్ స్థానిక దేవాంగులతో కలిసి ఆవిష్కరించారు. బుధవారం దసరా నవరాత్రి ఉత్సవాల పోస్టర్లను విడుదల చేసిన ఆలయ చైర్మన్ కొత్త శరత్ ఉత్సవ వివరాలను వెల్లడించారు. విజయదశమి శరన్నవరాత్రి ఉత్సవాలు 2024 అక్టోబర్ 3 నుంచి 2024 అక్టోబర్ 10వ తేదీ వరకు స్థానిక ఊరగాద్రి శ్రీ చౌడేశ్వరి ఆలయంలో నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కొత్త శరత్ తెలిపారు. నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. మొదటిరోజు అక్టోబర్ మూడవ తేదీ ఆశ్వీజ పాడ్యమి గురువారం చౌడేశ్వరి అమ్మవారు బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణ లో భక్తులకు దర్శనమిస్తారని గుర్తు చేశారు. అక్టోబర్ నాలుగవ తేదీ ఆశ్వయుజ శుద్ధ విదియ శుక్రవారం అమ్మవారు గాయత్రీ దేవిగా, ఐదో తేదీ ఆశ్వయుజ శుద్ధ తదియ శనివారం శ్రీ అన్నపూర్ణ దేవిగా, ఆరో తేదీ ఆశ్వయుజ శుద్ధ చవితి ఆదివారం అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా, ఏడో తేదీ ఆశ్వయుజ శుద్ధ పంచమి సోమవారం శ్రీ మహా చండీ దేవిగా, ఎనిమిదవ తేదీ ఆశ్వయుజ శుద్ధ పంచమి, షష్టి మంగళవారం శ్రీ మహాలక్ష్మి దేవిగా, తొమ్మిదో తేదీ ఆశ్వయుజ శుద్ధ షష్టి, సప్తమి బుధవారం శ్రీ సరస్వతి దేవిగా, పదో తేదీ ఆశ్వయుజ శుద్ధ సప్తమి, అష్టమి గురువారం శ్రీ దుర్గాదేవి గా, పదు కొండో తేదీ ఆశ్వయుజ శుద్ధ అష్టమి, నవమి శుక్రవారం శ్రీ మహిషాసుర మర్దినీ దేవిగా, పన్నెండో తేదీ ఆశ్వయుజ శుద్ధ దశమి శనివారం శ్రీ ఊరగాద్రి చౌడేశ్వరి దేవి శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ చైర్మన్ కొత్త శరత్ తెలిపారు. యావన్మంది భక్తులు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని దర్శించుకుని చౌడేశ్వరి దేవి కృపను పొందాలని ఆలయ చైర్మన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక దేవాంగులు లక్కా ఎర్రిస్వామి, చెంగల నాగరాజు, ధనుంజయ, రెడ్డి ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, ఉట్టి నారాయణస్వామి, రామన్న తదితరులు పాల్గొన్నారు.



# గ్రామసభలో వచ్చిన సమస్యలను పరిష్కరిస్తాం

## బిజెపి నాయకులు

**ధర్మవరం మేజర్ న్యూస్:** గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చే సమస్యలను తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాల సిబ్బంది పేర్కొన్నారు. ధర్మవరం మండలం, నేలకోట తాండ పంచాయతీ లో బుదవారం గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది పాల్గొని ప్రజల నుండి సమస్యలను స్వీకరించారు. గ్రామస్థులకు ఇంకుడు గుంతల గురించి అవగాహన కల్పించారు.

గ్రామంలో మురుగు కాలువలు మరియు సిసి రోడ్ల సమస్య ఉందన్నారు. ఈ సందర్భంగా కార్యాల సిబ్బంది మాట్లాడుతూ మంత్రివర్యులు సత్యకుమార్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేసేందుకు ఆయన కృషి చేస్తున్నారని చెప్పారు. మంత్రి కార్యాలయ సిబ్బంది ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి పాఠశాలలోని మౌలిక వసతుల గురించి తెలుసుకున్నారు. అంగన్వాడి సెంటర్ కోసం గ్రామంలో కేటాయించిన మూడు సెంట్ల స్థలాన్ని పలువురు వ్యక్తులు కబ్జా చేశారని గ్రామస్తులు ఫిర్యాదు చేయగా, కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడ అంగన్వాడి కేంద్రం నిర్మించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సూర్యనారాయణ, సచివాలయం సెక్రెటరీ చంద్రిక, టెక్నికల్ ఆఫీసర్ భాస్కర,అశోక్, మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్, బిజెపి నాయకులు దోలా రాజారెడ్డి, డి చెర్లోపల్లి నారాయణస్వామి, ఎర్రజోడు లోకేష్, జింక రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



# చేతివేళ్ల పరిశుభ్రతపై అవగాహన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఇందులో భాగంగా తమ చేతి వేళ్ళు తరచు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని వైద్య ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం సుభాషిని తెలిపారు. బుధవారం స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సచివాలయం ఒకటిలో స్వచ్ఛతాహి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులకు చేతివేళ్ల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. చేతి వేళ్లను శుభ్రం చేసుకోవడానికి తొమ్మిది సూత్రాలను పాటించాలన్నారు. చేతులు నీటితో తడిపి సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. అరచేతి భాగాన్ని, చేతివేళ్ల సందులు పూర్తిగా శుభ్రం చేసుకోవాలని సూచించారు. చేతివేళ్ల చివర, బోటలో వేలు మధ్య సబ్బుతో రుద్ది శుభ్రం చేసుకుంటే మేలన్నారు. చేతిని మణికట్ట వరకు నీటితో తడిపి తువాలతో తుడుచుకోవాలని చెప్పారు. దీంతో ఎలాంటి సూక్ష్మ క్రిములు శరీరంలోకి చేరవని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జయ ప్రకాష్ గౌడ్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నల్లచెరువు పంచాయతీలో మండల వ్యవసాయాధికారిని భారతి ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిం చారు. కొన్ని రకాల పంటలను పరిశీలించి రైతులకు తగు సూచ నలు సలహాలు అందించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి మార్గాలు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ తో అందిస్తున్న వాటి వివరాలు, పంట నమోదుతో పథకాలు అమలు తీరు, రైతులకు అందుబా టులో ఉన్న ఎరువులు, సబ్సిడితో అందుబాటులో ఉన్న ప్రత్నమాయ విత్తనాలు, భూమి సారవంతం అయ్యే పద్దతులు, వాటిని అనుసరించే విధానాలు సేంద్రియ వ్యవసాయం ద్వారా కలిగే లాభాలు పట్ల రైతులకి పూర్తి స్థాయిలో అవగాహన కలిపించారు. కార్యక్రమంలో వి.ఏ.ఏ.భాస్కర్ నాయక్, రైతులు మోహన్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా పండిట్ దీన దయాళ్

# ఉపాధ్యాయ జయంతి

**పుట్లూరు,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆదేశానుసారం అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 1916లో సెప్టెంబర్ 25న ఉత్తరప్రదేశ్ లోని మధుర దగ్గర ఉన్న చంద్రబాన్ లో ఆయన జన్మించారని తెలిపారు. ఆయన పార్టీకి చేసిన సేవలు ఏనలేనివి, ఆయన చిన్నతనంలో ఆర్ఎస్ఎస్ లో చేరి క్రమశిక్షణ అలవర్చుకున్నారు.విశ్వ మానవాళిని దృష్టిలో ఉంచుకొని మానవతవాదంతో మెలగాలన్నారు. వ్యక్తి గుణం గొప్పది అయితే, సమాజ అభివృద్ధిలోకి వస్తుందని ఆయన కోరారని అన్నారు.నమ్మిన సిద్ధాంతం కోసం ఆయన జీవితాంతం కట్టుబడి ఉన్నారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పుట్లూరు మండల ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు రామ్మోహన్ , ఉపాధ్యక్షులు రామిరెడ్డి నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, రాజశేఖర్, కార్యదర్శులు హరినాథ్ రెడ్డి, చంద్ర, చెన్నారెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పారదర్శక పాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళలాంటివి - మంత్రి సవితమ్మ

పరిగి, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం 100రోజుల పాలన పూర్తయిన సందర్భంగా సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం విట్టాపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మంత్రి సవితమ్మ నిర్వహించారు. అనంతరం మంత్రి సవితమ్మ విట్టాపల్లి గ్రామములో సీసీ రోడ్, డ్రైనేజీ నిర్మాణానికి 57 లక్షల రూపాయల నిధులతో భూమిపూజ నిర్వహించి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలను అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఇళ్లకు ఇది మంచి ప్రభుత్వం మన స్టిక్కర్లను అతికించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరు ద్యోగులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశామని ప్రతి నెల 1వ తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందజేస్తున్నామని అవ్వ తాతలకు రూ.3000లు ఉన్న పెన్షన్ 1000 పించి రూ.4000లు ఇస్తున్నామని, అలాగే పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి ఐదు రూపాయలకే భోజనం అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి కూటమి



ప్రభుత్వానికి రెండు కళ్ళలాంటివని తెలిపారు. గత ప్రభుత్వంలో అమలు చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రైతుల మేలు చేశామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి, మాజి జడ్పీటీసీ సూర్యనారాయణ, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వడ్డే హనుమయ్య, చౌడప్ప, కాపు సెట్ల సంజీవరాయప్ప, ఎమ్మార్వో హసీనా సుల్తానా, అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

కదిరి, మేజర్ న్యూస్ :భారతీయ జనతా పార్టీ కదిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధ వారం భారత మాత ముద్దుబిడ్డ , ఏకాత్మ మానవతా వాద సిద్ధాంతకర్త, అంత్యో దయ స్ఫూర్తిప్రధాత , భారతీయ జన్ సంఘ్, బీజేపీ మూలపురుషుడు శ్రీ పండిట్ దీన్ దయల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారు బోధించిన సిద్ధాంతా లను అనుసరిస్తూ, వారి అకుంఠిత కార్యదక్షత, దేశ భక్తి నుండి స్ఫూర్తి పొందుతూ వారికి చిత్రపటానికి పూల మాలలతో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు తలుపుల గంగాధర్, మైనార్టీ నాయకులు సాధిక్ భాష , కదిరి పట్టణ అధ్యక్షులు కొత్త రమేష్ బాబు, రాష్ట్ర నాయకులు తలమర్ల హరి గౌడ్, సీనియర్ నాయకులు కిష్టప్ప, బిజెపి పట్టణ నాయకులు ఆవుల శ్రీనివాసులు,శ్రావణ బుజ్జి, రూరల్ మండల అధ్యక్షుడు సోమే చలపతి, మహిళా మోర్చా నాయకురాలు కృష్ణవేణిమ్మ, పద్మావతి , యువ మోర్చా నాయకులు హరీష్ బాబు, వంశీ కృష్ణ, సుహేల్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం అర్బన్‌లో టిడిపిని రక్షించండి

## - ఎమ్మెల్యే వ్యవహారంతో అర్బన్‌లో టిడిపి బతికే పరిస్థితి లేదు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ నీ రక్షించాలని నగరంలోని ఎనిమిదవ డివిజన్ కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు రంగనాథ్ వేడుకున్నారు. బుధవారం నగరంలోని ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కార్యకర్తలు నాయకులు అందరూ గుర్తుకు వస్తారని ఎన్నికలు ముగిసిన తర్వాత తమను పట్టించుకునే పాపాన పోవడం లేదంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ



నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన, ఆయన తల్లి అనసూయమ్మ మీడియా సమావేశం నిర్వహించి తమ ఆవేదన వ్యక్తం చేశారు. తాము రేషన్ షాపు డీలర్ షిప్ అడగలేదని, తమకు పార్టీ పదవులు అవసరం లేదని కేవలం పార్టీలో గుర్తింపు లభిస్తే చాలని వేడుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నామన్నారు. నగరపాలక సంస్థ ఎన్నికలలో కనీసం పార్టీ తరపున పోటీ చేసే నాయకులే కరువయ్యారని ఆ సమయంలో పార్టీ కోసం ఎంతో కష్టపడిన కుటుంబం తమదని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున తమ తల్లి అనసూయమ్మ ఎన్నికల అభ్యర్థిగా నిలబడిందని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం పార్టీ నిలబడే పరిస్థితి లేదని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులను వెంటేసుకుని తిరుగుతున్నారని దీంతో తమకు తీవ్ర ఇబ్బంది నెలకొందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తాము పార్టీలో ఎలా కొనసాగుతామని ప్రశ్నించారు. రాష్ట్ర నాయకత్వం నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ ఈ వ్యవహారాన్ని గమనించాలని సూచించారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన తమకు దక్కే గౌరవం ఇదేనా అంటూ ప్రశ్నించారు. పార్టీలో పదవులు ముఖ్యం కాదని పార్టీ నాయకులే ముఖ్యమని అంశాన్ని గమనించాలన్నారు. తమకు తీరని అన్యాయం జరుగుతోందని న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీన్ దయాళ్ జయంతి వేడుకలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :భారతీయ జనసం వ్యవస్థాం కులు, బిజెపి మూల పురుషుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను బుధ వారం మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. స్థానిక పై షెల్టర్ సమీపాన దీన్ దయాల్ చిత్రప టాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియా డారు. పండ్లు, మిఠా యిలను పంపిణీ చేశారు. ఏకాత్మ మానవతావాద సిద్ధాం త కర్త, అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత జనసం వ్యవస్థాపకులు దీన దయాల్ సమాజ వికాసానికి, నిరుపే దలకు వెలలేని సేవలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సోమల ప్రకాష్, వెంకటేష్, నాగ భూషణ, ఫణి, కిషోర్ నాయక్, లక్ష్మీ ప్రసాద్, సోము, దేవేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



నల్లమాడ, మేజర్ న్యూస్: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి నూ రు రోజులు అవుతున్న సందర్భంలో ప్రతి గ్రామంలోనూ ఉమ్మడి ఎన్డీఏ నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలనపై ప్రచారం నిర్వహిస్తూ మూడు రోజులు పాలన ఎలా సాగుతుందన్న విష యాలపై ప్రజలకు అవ గాహన కల్పించి, ప్రభుత్వ పథకాల చేరవుకు ఏ విధంగా ఉన్నాయన్న విషయా లపై సచివాలయ సిబ్బంది, గ్రామ పంచా యతీ సర్పంచుల ఆధ్వర్యంలో ఇంటింటా తిరిగి అవ గాహన కల్పించారు. మండలంలోని పుల గంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కొండే ప్రభాకర్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా పంచాయతీ కార్యదర్శి మస్తాన్, సిబ్బంది పులగంపల్లి, బొగ్గిటివారిపల్లి, కాయలవాండ్లపల్లి తదితర గ్రామాలలో పర్యటించి పంచా యతీ వాట్సప్ సం బంధించిన క్యూఆర్ కోడ్ సంబంధించిన ఆదేశాలను పాటిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ ప్రభుత్వం నిర్వహి స్తున్న సంక్షేమ పథకా ల పట్ల సంతృప్తిగా ఉన్నారా లేదా అన్న విషయాలను ప్రజల నుంచి అడిగి తెలుసు కున్నారు. ఈ కార్య క్రమంలో వెంకటేశ్వరి, నాన్సీ రాజేశ్వరి, మధు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బళ్లారి ఆర్టీవోను సన్మానించిన ప్రైవేటు ట్రావెల్స్ ఓనర్స్

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : బళ్లారి సారిక సంస్థ అసిస్టెంట్ ఆర్టీవో గా పనిచేస్తున్న శ్రీనివాస్ గిరి కు బళ్లారి జిల్లా ఆర్టీవోగా ప్రమోషన్ రావడంతో హీరేహాళ్ మండలంలో ఉండే ప్రైవేట్ ట్రావెల్స్ అసోసియేషన్ ఓనర్స్ బళ్లారిలో ఆర్టీవో కార్యాలయం లో ఆయన కలిసి పుష్పగుచ్ఛంతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే బి ట్రావెల్స్ అధినేత హెచ్ఆర్ ఉమేష్ గౌడ, మర్రి స్వామి సీనియర్ పాత్రికేయులు, కె ఆర్ దేవరాజ్ గౌడ, ( ఏ ఆర్ ట్రావెల్స్ ) ఖలీమ్ భాష ( బి ఎం ఎస్ ట్రావెల్స్ ) వైసిపి జిల్లా ఉపా ధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, అమీద్ భాష, పాండు, తదితరులు పాల్గొన్నారు.



# పండిట్ దీన్ దయాళ్‌కు ఘన నివాళులు

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం భాజపా కార్యాలయ సమీపం నందు బుధవారం తాడిపత్రి అసెంబ్లీ కో కన్వీనర్ పొట్టే గంగాధర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాల్యంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన ఆయన విశ్వ మానవాళిని దృష్టిలో ఉంచుకొని ఏకాత్మకత, మానవతవాదంతో మెలగాలని, వ్యక్తి గుణం గొప్పదైతే, సమాజము అభివృద్ధి బాటపడుతుందని, దేశ అభివృద్ధి కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అంత్యోదయ విధానంతో సమాజంలో అట్ట డుగున ఉన్న వ్యక్తులకు ప్రభుత్వ పథకాలలో తొలి ప్రయోజనం చేకూరాలని మానవాళికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ కార్యదర్శి తలారి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు రఘువీరాచారి, రాజశేఖర్, జయ రాముడు, ఎస్సీ మోర్చ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సుభాష్ చంద్రబోస్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వేతనాలు చెల్లించాలని వినతి..

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** కదిరి వ్యవసాయ పరిశోధన కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్లో ఉన్న నాలుగు నెలల జీతం చెల్లించాలని, కార్మికులకు సంబం ధించిన పిఎఫ్ ఖాతా వివరాలు ఇవ్వాలని, దాదాపు 15 సంవత్స రాలకు పైగా ఈ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు రోజు మార్చి రోజు పని పెట్టే పద్ధతి ఆపాలని వీరందరిని టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తించి ఉపాధి భద్రత కల్పిం చాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ పరిశోధన కేంద్రం వర్కర్స్ యూనియన్ ( ఆధ్వర్యంలో బుధవారం ప్రధాన శాస్త్రవేత్త ఓ వెంకటే శ్వర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాం ట్రాక్ట్ కార్మికుల సమ స్యలను పరిష్కరిస్తా నని, పిఎఫ్ వివరా లను కార్మికులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయ కులు జగన్మోహన్, రామ్మోహన్, ముస్తాక్, ఫాజిల్, బాబ్జన్ తదితరులు పాల్గొన్నారు.



# పోషన్ అభియాన్ యాక్టివిటీలను విస్తృతంగా చేపట్టాలి

## - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం మేజర్ న్యూస్:** పోషన్ అభయాన్ యాక్టివిటీలను విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పోషన్ అభయాన్ యాక్టివిటీలు చేపట్టడంపై సూపర్వైజర్లు, సిడిపిఓలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోషన్ అభయాన్ యాక్టివిటీలను ఎక్కువగా చేయాలని, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఐదు చొప్పున రోజువారి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఇంటింటికీ వెళ్లడం, సమావేశాలు నిర్వహించడం, ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం, ర్యాలీలు నిర్వహించడం, సీమంతాలు, అన్నప్రాసనాలు, అక్షరాభ్యాసాలు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం చేయాలన్నారు. ఈనెల 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు పోషణ అభియాన్ యాక్టివిటీలను చేపడుతుండగా, ప్రతి రోజు అంగన్వాడీ కార్యకర్త ఐదు కార్యక్రమాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో రోజు చేసే యాక్టివిటీలను 100 శాతం చేరుకోవాలని ఆదేశించారు. ఐసిడిఎస్ తోపాటు సంబంధిత అధికారులు కూడా ఈ యాక్టివిటీలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐసిడిఎస్ పిడి డా.బిఎన్.శ్రీదేవి, సూపర్వైజర్లు, సిడిపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయాల్లోని రికార్డు రూములను

# అక్టోబర్ 2లోగా నవీకరించాలి

## - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం మేజర్ న్యూస్:** తహసీల్దార్ కార్యాలయాల్లోని రికార్డు రూములను అక్టోబర్ 2వ తేదీ లోపుల నవీకరించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్డీఓ కార్యాలయాన్ని మరియు తహసీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం పామిడి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జెసి పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రికార్డ్ రూమ్ లను పరిశుభ్రంగా ఉంచాలని మరియు రికార్డులను క్రమ పద్ధతిలో అమర్చి వాటి యొక్క వివరములు తెలుపు విధంగా సూచన కార్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో రికార్డు గదికి సంభంధించిన రిజిస్టరును నిర్వహిం చాలన్నారు. అన్ని కార్యాలయాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఉద్యోగులు అందరూ నిర్ణీత సమయంలో కార్యాలయమునకు హాజరు కావాలన్నారు. అలాగే జిల్లాలోని అందరూ తహసీల్దార్లు వారి కార్యాలయాలలోని రికార్డు రూములను అక్టోబర్ 2వ తేదీలోపు పరిశుభ్రంగా మరియు రికార్డులను క్రమ పద్ధతిలో అమర్చి వాటి యొక్క వివరములు తెలుపు విధంగా సూచన కార్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహసీల్దార్ కార్యాలయంలోని రికార్డు రూమ్ లను తనిఖీ చేసి అందరూ తహసీల్దార్లు పై సూచనలు తప్పక పాటించేటట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాన్8. అలాగే అక్టోబర్ 2వ తేదీ నుండి ప్రతి కార్యాలయాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. భూమి సమస్యల మరియు రెవెన్యూ సేవల మీద ప్రత్యేక దృష్టి ఉంచి వాటిని నిర్ణయించిన సమయంలో పరిష్కరించాలన్నారు. అలాగే కార్యాలయం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని జెసి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, అనంతపురం, పామిడి తహసీల్దార్లు హరికుమార్, శ్రీధర్ మూర్తి, పాల్గొన్నారు.

# ఆధునిక పరిజ్ఞానంతో పంటలు సాగు చేయాలి

## - పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట



తనకల్లు, మేజర్ న్యూస్ : రైతులు ఆధునిక పరిజ్ఞానం కలిగి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే వ్యవసాయ పంటలను సాగు చేసుకుని లాభదాయకమైన వ్యవసాయం కొనసా గించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని గోవిందువారిపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఎమ్మె ల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అధునాతనమైన ఆధునిక పరికరాలను ఉపయోగించి ఈనాటి ఉపయోగకరమైన ఆర్గానిక్, ఆయిల్ ఫామ్స్, డ్రాగన్ ఫ్రూట్స్ లాంటి అనేక లాభ దాయకమైన వ్యవసాయం ద్వారా అధిక దిగుబడి సాధించి మంచి లాభాలు పొందవచ్చన్నారు. పండిం చిన పంటను మంచి మార్కెటింగ్ చేసుకోవాలన్నారు. వ్యవసాయ అను బంధ శాఖలు విస్త రణ, క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా రైతులకు అవసరమైన జ్ఞాన నైపుణ్యాలను కొత్త పద్ధతులను సులభంగా అర్థమయ్యే విధంగా అధ్యయనానికి పంట ఉత్పత్తి సాంకేతికతలపై అవగాహన కల్పిం చాలని వ్యవసాయ అధికారులకు సూ చించారు. మెరుగైన సాగు పద్ధతులను అవలంబించడం సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం వ్యవసాయంలో ప్రతి రైతు ఆదాయాన్ని పెంచే విధంగా ఉండాలన్నారు. వేరుశనగ పంటను పరిశీలించి వ్యవసాయ అధికారులు రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. రైతులకు ఉలవలు భూ సార పరీక్ష కార్డులను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడి సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్, వ్యవసాయ సహాయకులు ఉద్యానవన పశువర్ధక ప్రకృతి వ్యవసాయ సంబంధిత అధి కారులు, మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, రాజారెడ్డి, జనసేన మండల కన్వీనర్ కెవి రమణ, అమర్ కార్తికేయ, ముని కుమార్, మాజీ సర్పంచ్ గోవిందు, బుగిడే చంద్ర, సోం పాలెం నాగభూషణ, రెడ్డి ఖాన్, దేగానివారిపల్లి శంకర్ నాయుడు, మల్లెల అశోక్, ప్రభాకర్ రెడ్డి, మాభాష, దస్తగిరి, జియాఉల్లా, పరాకువాండ్లపల్లి రామాంజులు రెడ్డి, కోటూరు నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంపై విచారణ

## - విచారణకు ప్రత్యేక బృందం ఏర్పాటు

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలతో నిర్ణయం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని లావణ్య ఆసుపత్రిలో జరిగిన రాధమ్మ అనే వివాహిత శస్త్ర చికిత్సకు సంబంధించి జరిగిన నిర్లక్ష్యంపై విచారణకు ఆదేశించినట్లు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ కే ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బ్రహ్మారాంబికా దేవి ఆదేశాల మేరకు విచారణ వేసినట్లు ఆయన తెలిపారు. హంస పల్లి గ్రామానికి చెందిన రాధమ్మ అనే వివాహిత గర్భసంచి తొలగింపు శస్త్ర చికిత్స కు సంబంధించి నిర్లక్ష్యంగా వైద్యం అందించి ఆమె అనారోగ్యానికి కారణమైన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి జనరల్ సర్జరీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమణ నాయక్ పై విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అంశానికి సంబంధించి విచారణ అధికారులుగా డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ రామస్వామి నాయక్, డాక్టర్ రంగస్వామి లను విచారణ అధికారులుగా నియమించడం జరిగిందన్నారు. వారు అందించే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి



హిందూపురం మేజర్ న్యూస్: లేపాక్షి మండల కేంద్రము లో బుధవారం బిజెపి మండల అధ్యక్షులు ఎం. నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆర్జెహెచ్ ఫంక్షన్ హాల్ నందు దీన దయాళ్ పండిట్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ మండల అధ్యక్షులు మాట్లాడుతూ భారతీయ రాజకీయాలు మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలలో పాతుకు పోలేదని ఆయన అభిప్రాయ పడ్డార అన్నారు. దీన దయాళ్ ఉపాధ్యాయ ప్రకారం భారతీయ ఆలోచన యొక్క పెరుగుదలకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విషయానికి వస్తే, దానిని స్వీకరించాలని ఆయన కోరారు అని , వారు దేశానికి సంఘానికి ఎంతో సేవలు అందించారు అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాబు ప్రసాద్, హరీష్ గుప్తా, యువ నాయకులు శేఖర్ , శ్రవణ్,జగదీష్ కుమార్, పవన్, రవి, కిరణ్,సజ్జి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి

గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండల కేంద్రంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సామల కేశవరెడ్డి ఆధ్వర్యంలో బుధ వారం పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడు తూ పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ దేశ విభజనను అంగీ కరించలేదని,అఖండ భారతదేశం కోసం అహర్నిశలు శ్రమిం చరాన్నారు. దేశంలో కుటుంబ వ్యవస్థ బాగుండాలని,దేశం మీద అభిమానం ప్రతి ఒక్కరిలో వుండేవిధం గా వార పత్రికలను, మాస పత్రికలను ప్రచురించారు. సమా జంలో అట్టడుగు వర్గాల నుండి అన్ని వర్గాల వారికి సంక్షేమం, అభివృద్ధి సమానంగా అందజేసే విధంగా ఆలోచనలను పంచుకున్నారు. ఏకత్వ, మానవతా, అంత్యోదయ వంటి ముల సూత్రాలను ఆచరించారని తెలిపారు. సివిల్స్ ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ ఉద్యోగం వద్దని దేశం కోసం పనిచేస్తాను అని ఉద్యోగంను వదులు కున్నారని వివరించా రు.అనంతరం మిఠాయిలు పంచుకు న్నారు. ఈ కార్యక్రమం లో బీజేపి కిసాన్ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ సమీవుల్లా, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రామణప్ప, సేవా భారతి మండల ఉపాధ్యక్షుడు మధు సూదనరెడ్డి, గంగయ్య యాదవ్, వెంకటరెడ్డి, బాలాచంద్ర,సుధాకర్ రెడ్డి లక్ష్మన్న తది తరులు పాల్గొన్నారు.



# రైతులకు పంట పెట్టుబడి సాయాన్ని రూ.20వేలు జమ చేయాలి

## – కలెక్టరేట్ ఎదుట రైతు సంఘం ధర్నా



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వరుస కరవులు, పంటల సాగులో అప్పులతో కుదేలైన రైతాన్నలకు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు పంట పెట్టుబడి సాయం రూ.20,000 వేలు వెంటనే విడుదల చేసి రైతాన్నలను ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సంగమేశ్వర సర్కిల్ నుండి రైతు సంఘం నాయకులు కలెక్టర్ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రధాన గేటు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తరిమెల నాగరాజు, ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం 2023 ఖరీఫ్, రబీ లో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, సకాలంలో వర్షాలు రాక అతివృష్టి అనావృష్టి వల్ల సాగుచేసిన పంటలు పూర్తిగా నష్టపోయారని,చేసిన అప్పులు తీర్చలేక మనోవేదనకు గురౌతున్నాం న్నారు. వ్యవసాయ మోటర్లుకు మీటర్లు అమర్చే, రైతుల మెడకు ఉరితాడులాంటి జీవో నెంబర్ 22ను వెంటనే రద్దు చేసి,ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలన్నారు. జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నీరు అందించలన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే చలో విజయవాడకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం బాల రంగయ్య, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి శివారెడ్డి,విరుపాక్షి రాజారామ్ రెడ్డి ,చెన్నారెడ్డి, నల్లప్ప ,ఎంకే వెంకట్ రెడ్డి ,పోతులయ్య, కుళ్లాయప్ప ,మల్లికార్జున, లక్ష్మీనారాయణ, రెడ్డిపల్లి శ్రీనివాసులు, కొండారెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం 100రోజుల సుపరిపాలన అద్భుతం



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు చిలమత్తూరు మండలం వీరాపురం గ్రామపంచాయతీ ఉపసముద్రం గ్రామం గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నంజి రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వం సంక్షేమాన్ని భూతద్దంలో చూపుతూ అభివృద్ధిని విస్మరించి,దౌర్జన్యాలు దాస్తీకణాలు చేసి కమిషన్ల కక్కుర్తిలో కూరుకుపోయి, లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన తరుణంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల సుపరిపాలన చూసి రాష్ట్ర ప్రజల అభినందిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అనుభవం, జనసేన అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి సహకారంతో రాష్ట్రం పురోగతి చెందుతుందని, ప్రజలందరికీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పైన విశ్వాసం పెరిగింది. ఎన్నికల ముందు ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కోటిగా నెరవేర్తించుకుంటూ ముందుకు సాగుతున్న క్రమం చాలా గొప్పగా ఉన్నది. ఎన్డీఏ కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ఇవ్వడం వలన నిరుద్యోగులకు కొంత ఉపశమనం కలిగి ఆనందంగా ఉన్నారు. ప్రతినెలా ఒకటో తారీఖున వృద్ధులకు,వితంతువులకు పింఛన్ 4000 రూపాయలు ఇస్తున్నందుకు పింఛనుదారులందరూ సంతోషాన్ని వెలబుచ్చుతున్నారు. వికలాంగులకు ప్రతినెలా ఒకటో తారీఖున 6000 పింఛన్ ఇవ్వడం వలన వికలాంగుల అందరూ సంతోషంగా ఉన్నారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు చెల్లించకుండా పెండింగ్ పెట్టిన బకాయిలను చెల్లించడం వల్ల రైతులు సంతోషాన్ని వెలబుచ్చుతున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్షన్ రద్దు చేయడం వల్ల రాష్ట్ర ప్రజలందరూ సంతోషాన్ని వెలబుచ్చుతున్నారు. అన్నా క్యాంటీన్ల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రూపాయలకే భోజనం అందించడం వలన బడుగు బలహీనవర్గ ప్రజలందరూ ఆనందాన్ని వెలబుచ్చుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13,326 పైచిలుకు గ్రామసభలు జరిపి ప్రపంచ రికార్డును నిల్కొల్పిన ఘనతకు భారతదేశ ప్రజలందరూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామ స్వరాజ్య దిశగా ముందుకెళుతున్న తరుణాన్ని చూసి అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ చిన్నమ్మ, బూత్ ఇంచార్జ్ రవీందర్ రెడ్డి, గంగిరెడ్డి, శ్రీరామప్ప, ఆదినారాయణ, సూర్యనారాయణ రెడ్డి, రామకృష్ణ, శివప్ప శంకర్ రెడ్డి, లక్ష్మీదేవి, ఆదినారాయణ, మల్లికార్జున, గంగాధరప్ప, రామకృష్ణ, గొల్ల అశ్వ తప్ప, గ్రామపంచాయతీ కార్యదర్శి , వెల్ఫేర్ అసిస్టెంట్ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాండురంగ నగర్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

## – ఎన్టీఆర్ విగ్రహానికి పాలభిషేకం చేసిన టిడిపి నాయకులు

**హిందూపురం మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి100 రోజులు పరిపాలన పూర్తి అయిన సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు 27వ వార్డ్ టిడిపి ఇన్చార్జ్ శశికళ జయ సింహ అద్వర్యం లో బుధవారం పాండురంగ నగర్ లో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు బిజెపి నాయకులు సంయుక్తంగా స్థానిక పార్కు లో ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాండురంగ నగర్ లో ఇది మంచి ప్రభుత్వం అనే నినాదంతో ఇంటింటికి వెళ్లి100 రోజుల పరిపాలన పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు అందజేశారు. స్వర్గీయ ఎన్టీ రామారావు నుండి నేటి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వరకు హిందూపురం నియోజకవర్గం అన్ని రంగాల్లోను అభివృద్ధిలో ముందుకెళుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కౌన్సిలర్లు డిఈ రమేష్, నాగేంద్రమ్మ, పాండురంగ నగర్ డెవలప్మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగ కుమార్, బిజెపి నాయకుడు ఆదర్శ్ కుమార్,టిడిపి నాయకులు అమర్నాథ్, మురళి దేశాయ్, వెంకటేష్, నాగార్జున, రవి, కళ్యాణ్, అశ్వత్తమ్మ , సుధా, పాల్గొన్నారు,



# ఘనంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : భారతమాత ముద్దు బిడ్డ, ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త, అంత్యోదయ స్ఫూర్తిప్రధాత , భారతీయ జన్సంఘ్, బీజేపీ మూల పురుషుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని బుధవారం పట్టణంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహిం చారు. ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు బోధించిన సిద్ధాంతాలను అనుసరిస్తూ, వారి అకుంఠిత కార్యదక్షత, దేశ భక్తి నుండి స్ఫూర్తి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉత్తమ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు డిఎల్ ఆంజనేయులు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు హసనాపురం చంటి, మాజీ పట్టణ అధ్యక్షులు నందిశెట్టి బాబు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# జిమ్‌ను పునర్నిర్మాణం చేయాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగరపాలక కార్పొరేషన్ పరిధిలోని జిమ్ పెచ్చులూడి శిథాలావస్థకు చేరుకుంటుందని, విద్యార్థుల సౌకర్యం జిమ్‌ను పున:నిర్మాణం చేయాలని ఏఐవైఎఫ్ నగర కమిటి నాయకులు నగర పాలక సంస్థ అధికారులకు బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అఎంతో నిరుద్యోగ యువకులు పోలీస్ కానిస్టేబుల్ ఆర్మీ కోచింగ్ తీసుకుంటున్న అభ్యర్థులు వేల సంఖ్యలో ఉన్నారని, వారి శరీరాన్ని దృత్వం చేసుకోవడానికి వ్యాయామం చాలా అవసరమని, మున్సిపల్ కార్పొరేషన్ జీమ్‌లో లక్ష్యాలు రూపాలకు సంబంధించిన పరికరాలు ఉన్నాయన్నారు. అయితే జిమ్ పేచ్చులూడి కిందపడి శిథిలావస్థకు చేరి మూతపడిందని, జిల్లా అధికారులు దృష్టి పెట్టి జిమ్‌ను పున:నిర్మాణం చేయాలని కోరారు.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయను ఆదర్శంగా తీసుకోవాలి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయను నేటి సమాజంలో యువత ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు సండిరెడ్డి శ్రీనివాసులు సూచించారు. బుశారం నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పండిట్ దీన్ దయాల్ జయంతి కార్యక్రమంలో సందిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఆశయాలను కొనసాగిస్తూ దేశంలో నరేంద్ర మోడీ రూపంలో చిట్టచివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ ఫలాలు అందేలా పాలన సాగిస్తున్నారన్నారు. దీన్ దయాల్ తన చివరి ప్రాణం పోయేంతవరకు కూడా దేశం కోసం దేశ అభివృద్ధి కోసం ఆలోచిస్తూ నిరంతరం దేశవ్యాప్తంగా పర్యటనలు చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఈశ్వర్ ప్రసాద్,మల్లిక, వెంకటేష్, నాగరాజు,రాజేష్ యువ మోర్చా నాయకులు సూర్య ప్రకాష్, శాంత కుమార్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అనంత కుమారి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఇలియాజ్, రఫీ,రాజేష్ రెడ్డి, మల్లేశ్వరి,మండల అధ్యక్షులు లక్ష్మణ్, గౌడ్,రామాంజి, చిరంజీవి తదితరలు పాల్గొన్నారు.

# జూడోలో బంగారు పతకం సాధించిన నసనకోట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు..



రామగిరి మేజర్ న్యూస్ : జాతీయ స్థాయి అండర్ 14 జూడో పోటీలకు నసనకోట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది అని, ఈనెల 22 వ తేది నుండి 24 వ తేది వరకు తిరుపతి లో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గెమ్స్ ఎంపిక పోటీలలో జయసింహ 25 కేజీల విభాగంలో కావ్య 40 కేజీల విభాగంలో (బంగారు పతకం ) ప్రథమ స్థానం సాధించి అక్టోబర్ 4 వ తేదీ నుంచి 8 వ తేదీ వరకు గుజరాత్ లో జరిగే జాతీయ స్థాయి జూడో పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పిడి చామంతి తెలపడం జరిగింది. ఎంపిక అయిన క్రీడాకారులను పాఠశాల హెడ్ మాస్టర్ నాగరత్న మరియు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# పండిట్ దీన్ దయాళ్ జయంతి

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కోడూరు పంచాయతీలో భారతీయ జనసంఘ్ పూర్వ అధ్యక్షులు పండిత్ దీనదయాల్ ఉపాధ్యాయ 108వ జయంతిని పురస్కరించుకొని బిజెపి నాయకులు ఘన నివాళులర్పించారు. కొట్లోపల్లి గ్రామం పోలింగ్ బాత్ 14 నందు వారి చిత్ర పటానికి పూలమాల సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బలాపురం శ్రీనివాసులు, ఎస్ లక్ష్మీనారాయణ, వెంకట్, వరలక్ష్మి, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు బిజెపి కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.



# పాత్రికేయులపై దాడులు ఆపాలి

## – పాత్రికేయులు ప్రజలు, ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తారని, వారికి రక్షణ కల్పించాలని యూనియన్ డిమాండ్

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ధర్మవరంలో సాక్షి విలేఖరిపై దాడి చేసిన అల్లరి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షులు పుల్లయ్య ఆధ్వర్యంలో జర్నలిస్టు ప్రతినిధులు పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రత్నకు వినతిపత్రం అందజేశారు. బుధవారం ఈ సందర్భంగా జర్నలిస్టు యూనియన్ నాయకులు మాట్లాడుతూ, పాత్రికేయులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తున్నారని, తమ వృత్తి ధర్మంలో భాగంగానే వారు బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ, వారిపై దాడులు ఎక్కువైపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "పాత్రికేయులు ఎవరిపైనా పక్షపాతం లేకుండా, నిష్పక్షపాతంగా పని చేస్తారు. కానీ, ఇటువంటి జర్నలిస్టులపై దాడులు దారుణం," అని యూనియన్ నాయకులు అన్నారు. అటువంటి దాడులు పునరావృతం కాకుండా, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయమై ఎస్పీ రత్న సానుకూలంగా స్పందిస్తూ, "ధర్మవరం ఘటనపై ఇప్పటికే కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నాం. నిందితులపై కఠినంగా



చర్యలు తీసుకుంటామని" హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ యూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి బాబు, ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు నాగరాజు, గణేష్, సాక్షి రిపోర్టర్లు రాజేష్, సాయి కృష్ణా రెడ్డి, మధు, విజయ్, అలాగే ఇతర జర్నలిస్టులు కేశప్ప, మురళి, రమణ, మహేష్, సతీష్, అంజిప్రసాద్, సి.సతీష్ బాబు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై సమీక్ష : ఎస్పీ రత్న

## – పోలీసు అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేత

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరు గట్టిగా పని చేయాలని ఎస్పీ వి.రత్న పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నేరాల నియంత్రణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రత్న మాట్లాడుతూ నేర నిరూపణ జరిగి శిక్షలు పడినప్పుడు నేరస్తులు భయపడతారనీ, తద్వారా నేరాల పరంపర తగ్గుతుందని అన్నారు. ఆమె, పోలీసులు టీం వర్క్ గా పనిచేసి పోలీస్ శాఖ గౌరవాన్ని పెంపొందించాలన్నారు. కేసుల ఛేదింపులో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు ఎస్పీ ప్రశంస పత్రాలు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ శాఖలు సమన్వయం చేసుకుని, నేరాల నియంత్రణలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ క్రమంలో ప్రజల్లో పోలీసులపై విశ్వాసాన్ని పెంచాల్సిన అవసరం ఉందని ఎస్పీ రత్న పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, వాటిని నివారించే ప్రయత్నాలు చేయాలని ఆదేశించారు. పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని



ఎస్పీ సూచించారు. మహిళా పోలీసులతో వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించి, వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆమె హితవు పలికారు. ఈ సమావేశం లో అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, పుట్టపర్తి డిఎస్పీ ఆవుల శ్రీనివాస రావు, కదిరి డిఎస్పీ శివ నారాయణ స్వామి, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, సిఐలు, ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో ప్రారంభమైన స్మార్ట్ మీటర్లు

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : పుట్టపర్తి సబ్ డివిజన్లో మొట్టమొదటి స్మార్ట్ మీటర్ ను హనుమాన్ సర్కిల్ లో సీసీ కెమెరాలకు అమర్చి ప్రారంభించారు. బుధవారం ఈ కార్యక్రమాన్ని విద్యుత్ ఏఈ నారాయణమ్మ, మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్మార్ట్ మీటర్స్ జేఈ అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ స్మార్ట్ మీటర్స్ మూడు దశలలో పట్టణంలో ప్రారంభిస్తామన్నారు. పట్టణంలోని హనుమాన్ టెంపుల్ వద్ద ఉన్న సీసీ కెమెరాలుకు ఈ స్మార్ట్ మీటర్ అమర్చడం జరిగిందన్నారు. మొదటి దశలో ప్రభుత్వ కార్యాలయాలకు, రెండవ దశలో క్యాటగిరి 2 లో ఉన్న గృహాలకు, మూడవ దశలో సాధారణ గృహాలకు ఈ స్మార్ట్ మీటర్స్ అమర్చడం జరుగుతుందన్నారు. ఈ స్మార్ట్ మీటర్స్ వల్ల విద్యుత్ ఆదాకు ప్రజలు అలవాటు పడతారన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య, లైన్ ఇన్స్పెక్టర్లు రాంబోజి నాయక్, భాష, లైన్మెన్లు గోపాల్ నాయక్, శ్రీరామ్ నాయక్, రామాంజనేయులు నాయక్ పాల్గొన్నారు.



# పెనుకొండ జూనియర్ కళాశాలకు పూర్వ విద్యార్థి బీపీ మిషన్ వితరణ

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బీపీ మిషన్ ను 2015 నుంచి 2017 వరకు చదివిన విద్యార్థిని కె లక్ష్మి బీపీ మిషన్ వితరణ చేశారు. సోమందేపల్లిలో



మండలం స్నేహలత నగర్ కాలనీకి చెందిన అమ్మాయి 2015 -2017 వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించారు. ఇటీవలనే హిందూపురం గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఉద్యోగం రావడంతో అందుకు గుర్తుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని,విద్యార్థులకు ప్రాక్టికల్స్ కోసం బిపి మిషన్ అవసరమని తెలుసుకొని మిషను గవర్నమెంట్ జూనియర్ కళాశాలలోని టీచర్స్ చాంద్ బాషా, రంగనాథ్ రెడ్డిలకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదువుకొని ఉన్నత స్థానాలలో ఉండాలని ఆమె అన్నారు. నేను కూడా ఎన్నో బాధలు పడి చదువుకోవడం తోనే నేడు ఈ స్థాయిలో ఉండడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. నా భర్త ప్రోత్సాహంతోని నేను చదివి ఈ స్థానంలో ఉండడం జరిగిందన్నారు. ప్రభుత్వ కళాశాలలో ఉన్నటువంటి ఉపాధ్యాయులు ఎంతో శ్రద్ధతో మనకు పాఠాలు బోధించడంతోనే మనము ఈ స్థానంలో ఉండడం జరుగుతుందన్నారు. గురువులను దైవంతో సమానంగా మనమందరం చూడాలని ఆమె తెలిపారు.

# తిరుమల శ్రీవారి ప్రసాదం కల్తీ చేయడంపై నాయకుల నిరసన

నల్లమాడ, మేజర్ న్యూస్ :తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదమును కల్తీ చేయడంపై బుధవారం మండల విహెచ్పి నాయకులు శివాలయంలో పూజలు నిర్వహించి ఆపై నిరసన వ్యక్తం చేశారు. విహెచ్పి మండల అధ్యక్షుడు బుట్టి నాగభూషణం నాయుడు, భయ్యా రెడ్డి లు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎంతో గొప్ప పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదాలను జంతువుల కొవ్వుతో తయారు చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ సమాజం తీవ్రంగా మండిపడుతోందన్నారు. హిందూ దేవాలయాలలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం కారణమన్నారు. శ్రీవారి ప్రసాదం కల్తీ కి కారమైన వారిపై కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవి కుమార్, మహేంద్ర నాయక్, జై. శ్రీనివా సులు,అరవింద్, రవీంద్ర, గుప్తా,రమణ, విశ్వనాథ్, కేశవరెడ్డి పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా అధ్యక్షుల ఎన్నిక



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ,ఎస్టీ పరిరక్షణ సమితి సమావేశం బుధవారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మునగాల సునీల్ కుమర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుజ్జుల వెంకటేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర వర్కింగ్ పెసిడెంట్గా మునగాల అనిల్ కుమార్,జిల్లా అధ్యక్షునిగా హరిజన రామాంజనేయులను ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామక పత్రాలు అందచేశారు. వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఎస్సీ,ఎస్టీ కాలనీ ప్రజలందరికి విద్య, వైద్యం, మెరుగైన సదుపాయాలు అందేలా సమితి ఆధ్వర్యంలో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు కుల్లాయప్ప,రాష్ట్ర లీగల్ అడ్వైజర్ బాలాజీ నాయక్ ,సభ్యులు రాజు ,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

## – ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అధికారుల ధనదాహానికి బలైన గార్లదిన్నె మండలం భూదేడు గ్రామానికి చెందిన రైతు సూర్యనారాయణ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించి వారి కుటుంబానికి రూ.25 లక్షలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున డిమాండ్ చేశారు. బుధవారం మీడియతో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల ధనదాహంతో అధికారుల నిర్లక్ష్యానికి దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రాణం ఉసురు తీసుకున్నారని, బాధ్యత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు . రైతు ఆఖరి కోరిక మేరకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసి ,రైతు సూర్యనారాయణకు తన వారసత్వంగా వచ్చిన భూమినిప్రభుత్వ రెవెన్యూ రికార్డుల్లో, ఆన్లైన్లో ఎక్కించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఏ రైతు ఇలా అధికారుల ధనదాహానికి బలికాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మల్లికార్జున ప్రభుత్వాన్ని కోరారు.

# పంటల సాగులో చీడపీడల నివారణకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి - ఏవో

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం మన్నీల, ఉప్పరపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాలల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో జె.శశికళ రైతులకు వేరుశనగ, కంది పంటలలో వచ్చుచీడ పీడల నివారణకు గల సస్యారక్షణ చర్యల గురించి సలహాలు సూచనలు ఇచ్చారు. ఖరీఫ్లో సాగుచేసిన పంట వివరాలు నమోదు చేసుకుని ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని కోరారు. అనంతరం రైతుల పొలాల మట్టి నమూనా పరీక్షల ఫలితాలను వాటి కార్డులను రైతులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, టిడిపి నాయకకులు, రైతులు, సిరికల్చర్ ఆఫీసర్ ఓబులేసు, ఏఈవో మురళీకృష్ణ,గ్రామ ఉద్యాన శాఖ సహాయకులువిజయభాస్కర్, రైతు సేవ కేంద్రం సహాయకులు లక్ష్మీదేవి,ఏ.హెచ్. ఏ శివ , గ్రామ సర్పంచ్, యం. పి. టీ. సి , గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

**మడకశిర, మేజర్ న్యూస్:** మండల పరిధి లోని హెచ్ఆర్ పాల్యం గ్రామానికి చెందిన నరసింహమూర్తి,లక్ష్మీదేవి కుటుంబం గత ఏడు సంవత్సరాలుగా ఒక చిన్న బాత్ రూమ్ గదిలోనే నివాసం ఉంటున్న వారికి స్థానిక ఎమ్మెల్యే రాజు అండగానిలబడి, ఇచ్చిన మాట ప్రకారం 24 గంటలు గడవకముందే బుధవారం ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ గుండుమల నూతన ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. .మంగళవారం మీడియాలో వచ్చిన కథనానికి వెంటనే ఆయన స్పందించి ,వారికి తక్షణ ఆర్థిక సాయంగా 25 వేల రూపాయలు అందించి, శాశ్వత గృహ నిర్మాణం కోసం కలెక్టర్ తో మాట్లాడి, వారి పరిస్థితిని కలెక్టరుకు ఆయన వివరించారు. కలెక్టర్ వెంటనే స్పందించి వారికి నూతన గృహాన్ని మంజూరు చేశారు, మంజూరైన నూతన గృహ నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు. నిరుపేదలైన తమకు ఆర్థిక సాయం అందించడమే కాకుండా నూతన గృహ నిర్మాణం చేపట్టినందుకు ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ



గుండుమలకు జీవితాంతం రుణపడి ఉంటామని నరసింహ మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, హౌసింగ్ డిఈ , సిబ్బంది గ్రామ పెద్దలు కవితాసత్యానారాయణ, టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి, టీడీపల్లి మంజునాథ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయి

## – 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్:** ప్రతి విద్యార్థికి క్రీడలు మానసిక వికాసానికి, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో గాను ఉపయోగపడతాయని ఎమ్మెల్యే కందికుంట వెంక టప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, అండర్ 14, 17 బాల బాలికల క్రీడా పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలు ప్రారంభించారు. సందర్భంగా క్రీడాకారుల ఉద్దేశించి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తి అలవర్చుకోవాలని, ఆపై ఓటమి, గెలుపును ఛాలెంజ్ గా తీసుకోవాలని సూచించారు. ఓటమి అయితే గెలవాలన్న ఆకాంక్షతో మళ్ళీ ప్రయత్నించాలని తద్వారా గెలుపు కాయమని తెలిపారు. అనంతరం క్రీడా పోటీలను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రారంభిం చారు. ఎమ్మెల్యే సైతం వాలీబాల్ పోటీలో పాల్గొని క్రీడాకారులను ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు



డైమండ్ ఇర్ఫాన్, నాయకులు జెఎస్ మన్సూర్, ఎంఈఓ చెన్న కృష్ణ, ప్రధానోపాధ్యాయులు లియాకత్, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల పిఈటిలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# జిల్లా స్థాయి క్రీడల పోటీలకు శింగనమల విద్యార్థులు ఎంపిక

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గ స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శింగనమల విద్యార్థి పి. పెద్దారెడ్డి షార్ట్ పుట్ విభాగంలో మొదటి స్థానం సాధించారు. లాంగ్ జంప్ ,హై జంప్ లో రెండవ స్థానం కే.గోవర్ధన్ రెడ్డి సాధించారు. 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం సాధించారు.లాంగ్ జంప్ రెండవ స్థానం ఎస్. నాగహర్షరాజ్ చెస్ విభాగంలో కూల్ విన్నర్ గా నిలిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.శింగనమల మండలంలోని సలకంచెరువు గ్రామం నుండి సి.పూజిత బ్యాడ్మింటన్ , పి.వేదశ్రీ 100 మీటర్ల పరుగు పందెం మొదటి స్థానం, హై జంప్ లో మూడవ స్థానం



సాధించారు. విద్యార్థులను పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.

# కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో ప్రజలకు సంక్షేమ పాలన

## – పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర మెంబర్ పోతుల లక్ష్మి నరసింహులు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వం వందరోజులు కార్యక్రమం “మన మంచి ప్రభుత్వం” అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో బుదవారం 10వ డివిజన్ 15వ సచివాలయంలో పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర మెంబర్ పోతుల లక్ష్మి నరసింహులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నారన్నారు. అన్నా క్యాంటీన్ లను ప్రారంభించి పేదల కడుపు నింపుతున్నారన్నారు. మెగా డిఎస్సి నీ విడుదల చేసి నిరుద్యోగుల ఆక్రందన వినడమైనది అన్నారు. దీపావళి రోజున దీపం వెలిగించి మూడు వంటగ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందివ్వడం జరుగుతుందన్నారు. ఇలా అన్ని మన మంచి ప్రభుత్వం అంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు అంటున్నారు



అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు కంటాదేవి, రమాదేవి, ఆది, విజ్జి, సరస్వతి, అర్చన,లడ్డు,పోతుల మంజునాథ్ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ పరీక్ష

హిందూపురం మేజర్ న్యూస్:-జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముకి టాలెంట్ పరీక్షలో భాగంగా హిందూపురం పట్టణంలో పైప్లైన్ రోడ్లో గల ఉషోదయ, శ్రీ బాలాజీ విద్య విహార్ పాఠశాలలో చెకుముకి టాలెంట్ పరీక్ష బుధవారం నిర్వహించారు. ఈ పరీక్ష ప్రధాన ఉద్దేశం సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను తొలగించి



విద్యార్థులను చైతన్యవంతులుగా చేయడానికి ,ప్రతి సమస్యను ప్రయోగాత్మకంగా విశ్లేషించి శాస్త్రీయ దృక్పథంతో పరిష్కరించుకోవడానికి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ పరీక్షల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పరీక్షను ఉషోదయ, శ్రీ బాలాజీ విద్యా విహార్ కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి ,ఏజీఎం రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ శివరాం, లక్ష్మి, అరుణ కుమారి, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ఎమ్మెల్యే శ్రావణి ఆదేశాలతో కంపచెట్లు తొలగింపు

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం చిన్నజ లాలపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణం కంపచెట్లతో నిండిపోయింది.వీటిని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు పాఠశాల ఆవరణంలో కంపచెట్లను తొలగించడంతో పాటు గ్రామ ప్రధాన రహదారిలో రోడ్డుకి ఇరువైపుల



శుభ్రం చేసినట్లు వెస్టు నరసాపురం పంచాయితీ సర్పంచ్ గుజ్జల వెంకట రాముడు,టిడిపి నాయకులు పట్నం నాగేష్ ,సుధాకర్ తెలియజేశారు.

# మైనార్టీ పథకాలను మళ్లీ పునరుద్ధరించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

కదిరి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఎన్డిఏ కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడం, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడంతో గతంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి, అభివృద్ధికి అమలు చేసిన పథకాలను మళ్లీ పునరుద్ధరించడం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ లకు మైనార్టీ నాయకులు ఎన్. ఇనాయత్ కృతజ్ఞతలు తెలిపారు.



ఇమాములకు 10000, బహుజన్ లకు 5000 గౌరవ వేతనం, మసీదుల నిర్వహణకు, హజ్ యాత్ర కోసం లక్ష రూపాయలు ఆర్థిక సాయంతో ముస్లిం మైనార్టీలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. రానున్న రోజుల్లో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం మరింతగా చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# మండల రైతులు వ్యవసాయ సూచనలు తప్పనిసరిగా పాటించండి : ఏఓ అన్వేష్ కుమార్

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం రాచేపల్లి, ఆనందరావుపేట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు శింగనమల మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు. రైతులతో వారు సాగు చేసిన పంటల గురించి చర్చించటం జరిగింది.వేరుశనగలో వచ్చు ఆకు మచ్చ తెగులుకు సాస్ కర్బెండజిమ్, మాంకోజెబ్ 100గ్రాములు ఒక ఎకరాకు వాడాలని, వరిలో సుడి దోమకి అసిఫేట్ 300 గ్రాములు ఎకరాకు వాడాలని రైతులకు సూచించినట్లు తెలియజేశారు.ఎరువులు రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారిణి అక్కమ్మ,రాచేపల్లి రైతు సేవాకేంద్రం ఎంపిఈఓ జయలక్ష్మి,మార్కెట్ యార్డు సిబ్బంది మహేష్,పలువురు రైతులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమ పాలనకు వంద రోజులు

## – ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట

**తనకల్లు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ప్రజలకు చేరువుగా ఉండి ప్రజా పాలనకు వంద రోజులు పూర్తి చేసుకున్నందుకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మండల కేంద్రంలోని బాలసముద్రం గ్రామ పంచాయతీలో బుధ వారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వ ఏర్పడగానే సంక్షోభంలో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి ఆమోదం తెలపడం గర్వించదగ్గ విషయం అన్నారు. అవ్వ, తాత లకు పింఛన్ గత ప్రభుత్వం లాగా విడ తలవారీగా పింఛన్లు పంపిణీ కాకుండా ఒకేసారి రూ.1000 రూపాయలు పెంచి 4000 రూపాయలు ఇవ్వడం మొదటి నెలలో ఒక్కొక్కరికి ఏడు వేల రూపాయల చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికి వెళ్లి 4.48 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర నిలిచిందన్నారు. గడచిన ఐదు సంవత్స రాలలో ఉద్యోగస్తులు జీతాలకు ఎదురు చూస్తూ ఉండేవారని, ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒకటో తారీఖున ఉద్యోగుల కు జీతాలు ఇవ్వడంతోపాటు అనవసరమైన యాపులను తొలగించాలన్నారు. గత ప్రభుత్వం చెల్లించ కుండా ఉన్న ధాన్యం కొనుగోలు బకాయిలు 1674.47 కోట్ల రూపాయలు చెల్లించి అన్నదాతకు అండగా నిలిచారన్నారు. గాంధీజీ కలలగన్న గ్రామ స్వరాజ్యం తీసుకురావడం కోసం. స్థానిక సంస్థలకు 1452 కోట్లు ఇచ్చి పంచాయితీల అభివృద్ధికి తోడు పాటు కల్పించారన్నారు.



పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా 175 అన్న క్యాంటీన్ పునర్ ప్రారంభించడంతోపాటు ఆకలికొన్న పేద లకు ఐదు రూపాయ లకే భోజనం కార్యక్రమం అందించడం జరుగుతు న్నాదన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించా రన్నారు.

ఈ మండల ప్రజలకు స్థానిక నాయకులు నా పైన చూపిన అభిమానానికి గెలుపుకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ మౌలిక సదుపాయా లు అయినటువంటి చంద్రబాబు నాయుడు కాలనీ లో సిసి రోడ్లు బాలసముద్రం రోడ్డుతో పాటు రైల్వే బ్రిడ్జి కింద ఇబ్బందులను తొలగించుటకు కృషి చేస్తానన్నారు. అంతే కాకుండా అత్యధికంగా తాండాలు, ఎస్సీ కాలనీలు గల మండలము కాబట్టి అందులో మౌలిక వసతులతో పాటు అభివృద్ధికి తోడ్పడే అన్ని కార్యక్రమాలు, స్మశాన వాటికలు, చౌరస్తారాలు లాంటి వాటిని అధికారులతో పాటు నాయకులకు కూడా భాగస్వాములై వారి సమస్యలు తీర్చుటకు సహకరించా లన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో చేపట్టే అప్పుడు రైతులకు గ్రామస్థాయి నాయకులు అధికారులను తెలిపి వారి క్రాప్ బుకింగ్ అయి తేనేమి విత్తన పంపిణీ అయితేనేమి లాంటివి కలిపించాలని తెలి పారు. అధికా రులు నాయకులు సమన్వ యంతో కృషిచేసి మండల అభివృద్ధికి తోడ్ప డాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సూర్య నారాయణ, ఏడి ఏ సత్యనారాయణ, తహసిల్దార్ శోభా సువర్ణమ్మ, ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకట రమణ, మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు రాజారెడ్డి, జనసేన నాయకులు కొట్టి అశ్వర్థ కుమార్, ఏవో శ్రీహరి నాయక్ ఏపిఎం వెంకట్ నా.రాయణ ఏపీవో మరియమ్మ,, సిడిపిఓ గంగరత్నమ్మ సూపర్వైజర్లు లక్ష్మీ దేవి, మాజీ సర్పంచ్ గోవిందు, పీజీ మల్లికార్జున, దినకర్ నాయుడు కోటిరెడ్డి, మధుకర్ నాయుడు, తెలుగు యువత మండలాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, జనసేన ఎంపీటీసీ అమర్ కార్తికేయ బీసీ నాయకులు సోం పాలెం నాగభూషణం, వాల్మీకి జిల్లా అధ్య క్షుడు అశోక్, గేమే నాయక్ తాండ సర్పంచ్ కాంతమ్మ, పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు శోభారాణి, ఎస్టీ సెల్ శంకర్ నాయక్ ఉత్తన్న నాయక్ శ్రీరాములు నాయక్, మాజీ ఎంపిటిసి రమణ, వంకపల్లి నారాయ ణరెడ్డి ఓబులేసు, ఈ తోడు గంగాధర, దుగినేపల్లి శ్రీధర్ రెడ్డి, పులి మహేష్ పులి కంటి నరసింహులు రామాంజులు రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పి.మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోంపాళ్యం నాగభూషణ మాట్లాడుతూ తెలంగాణ రజాకారుల మీద తిరగబడి పోరాటం చేసి తన సత్తా చాటిన దీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. వారి జయంతిని మండల కేంద్రంలో జరుపుకోవడం ఆనందాన్నోందని, అటువంటి ఉద్య మకారుల చరిత్ర భావితరాలకు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉంటుందని, అటువంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఏకం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు మల్లెం అశోక్, మాజీ ఎంపీటీసీ మహబూబ్ బాషా,ఎస్సీసెల్ చిన్నప్ప, రైతు సంఘం రమణ, పులి మహేష్, ఓబులేసు, బ్యాంకు రెడ్డప్ప, నరేంద్ర, జానకిరామ్, రాము డు, నారాయణ, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలి...

## – ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి పాతిరెడ్డి

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్య దర్శి జి పాతిరెడ్డి డిమాండ్ చేశారు. ఆత్మకూరు ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి జి. పాతిరెడ్డి ఉపాధ్యాయ సమస్యల గురించి మాట్లాడుతూ.. వెంటనే 117 జీవోని రద్దు చేసి



ఉన్నత పాఠశాలలో విలీనమైన 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలలో కలపాలని, అన్ని యాజమాన్యాలలో నెలవారి పదోన్న తలు కల్పించాలని,2018 నుండి డిఏ బకాయిలు చెల్లించాలన్నారు. 9, 10 వతరగతి హిందీ పాఠ్య పుస్తకాలలో కాఠిన్యత తగ్గించాలని, డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఏపీ టిఎఫ్ ఉపాధ్యా య సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడు ముందు ఉంటుందని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కార్యదర్శి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కౌన్సిలర్ గురురాజ్, సీనియర్ నాయకులు గంగిరెడ్డి, రామాంజనేయులు, శ్రీనివాసమూర్తి, మల్లేష్ రెడ్డి, రవి కుమార్, డి.శ్రీనివాసులు, ఉమాదేవి, పార్వతీదేవి, సుజాత, పద్మావతి, శ్రీలత పాల్గొన్నారు.

# దగ్గుపాటి రాకముందు రూ.1045కోట్ల అభివృద్ధి జరిగితే వంద రోజుల్లో వంద రూపాయల అభివృద్ధి అయినా చేశారా?

## – ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రశ్నించిన నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** దగ్గుపాటి రాకముందు వేరు దగ్గుపాటి వచ్చిన తరువాత వేరు అంటున్న ఎమ్మెల్యే మీరు రాకముందు 1045 కోట్ల అభివృద్ధి జరిగితే వంద రోజుల్లో మీరు వచ్చిన తర్వాత 100 రూపాయల నిధులు తీసుకుని వచ్చి అభివృద్ధి చేశారా? అని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని ప్రశ్నించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో బుధవారం ఆయన కార్పొరేటర్ల లతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ సమస్యలను తెలుసుకునేందుకు అనం తపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సోమవారం నగర పాలక సంస్థకు రావడం సంతోషమని వచ్చినందు కు కనీసం ఒక్క సమస్య అయినా పరిష్కరించి ఉంటే బాగుండేదని అయితే ఇదే సందర్భంలో కరోనా సమయంలో గత వైసీపీ పాలనలో రూ.1.60 కోట్ల పారిశుద్ధ్య నిర్వహణ నిధులలో అప్పటి ఎమ్మెల్యే, మేయర్ లు అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు చేయడం సమం జసం కాదన్నారు. గత కౌన్సిల్ సమావేశంలో కూడా ఇవే ఆరోపణలు చేస్తే అదే సమావేశంలో మీ ఎదురుగానే నాతోపాటు మా పాలకవర్గం వీటిని ఖండించి అవినీతి జరిగి ఉంటే విచారణ జరిపించాలని సూచించామని, జాయింట్ కలెక్టర్ ను విచారణకు నియమించారని గుర్తు చేశారు. మీ ప్రభుత్వమే అధికారంలో ఉందని ఆరోపణ




లపై విచారణ జరిపించి వాస్తవం అని తేలితే అప్పుడు మాట్లాడాలని వాస్తవాలు గమనించకుండా ఆధారాలు లేకుండా ఎవరో చెప్పిన మాటలు విని పదే పదే అవే ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు.మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కుటుంభం గత 40 ఏళ్లుగా రాజకీయాలలో కొనసాగుతున్నారని వారి నిజాయితీ నిబద్ధత జిల్లా ప్రజలకు తెలుసునని వాస్తవాలు తెలుసుకుని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడితే బాగుంటుందని సూచించారు. అదే విధంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తాను రాక మునుపు ఒక లెక్క ఇక నుంచి ఒక లెక్క అని మాట్లాడారని,ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ రాక మునుపు గత ఐదేళ్ల పాలనలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కృషితో నగరంలో రూ.1045 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు.బళ్లారి బైపాస్ నుండి పంగల్ రోడ్ వరకు ఫోర్ లైన్ రోడ్ నిర్మాణం,తక్కువ వ్యవధిలోనే టవర్ క్లాక్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం,రైల్వే అండర్ పాస్ ఏర్పాటు, నగరంలో ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల నిర్మాణం,6 అర్బన్ హెల్త్ సెంటర్ భవనాల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. అయితే ఎమ్మెల్యేగా దగ్గుపాటి ప్రసాద్ వచ్చాక తమ పాలక వర్గం రూ.13.80 కోట్లతో పలు పనులకు సంబంధించి టెండర్లు పూర్తి అయినా ఎందుకు పనులు జరగడం లేదో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు. డంపింగ్ యార్డ్ లో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన చెత్త తొలగింపునకు రూ.23 కోట్లతో బయోమైనింగ్ పనులు చేపట్టి 40 శాతం బిల్లు మాత్రమే ఇప్పటి వరకు ఇవ్వడం జరిగిందని అందులో అవినీతి జరిగి ఉంటే విచారణ జరిపించి బిల్లుల చెల్లింపు అపి వేయాలని ఆయన సూచించారు. ఎన్నికల సమయంలోఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగరంలో అండర్ గ్రౌండ్ తెస్తానని,రింగ్ రోడ్డు వెయిస్తానని,డంపింగ్ యార్డ్ తరలిస్తామని, పరిశ్రమలు తీసుకువచ్చి ఉపాధి కల్పిస్తామని ఇచ్చిన హామీలు ఏమైనాయో వంద రోజుల టీడీపీ పాలనపై చేపడుతున్న కార్యక్రమంలో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన సూచించారు. గత వైయస్సార్ ప్రభుత్వ హయాంలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం సంవత్సరం క్రితమే డిపిఆర్ లు తయారు చేశామని మీరు ఇప్పుడు వచ్చి 100 రోజుల్లోనే డీపీఆర్లు తయారు చేశాం అంటున్నారని మా హయాంలో చేసిన డిపిఆర్ గురించి మీరు చెప్పడం ఎంతవరకు సబబు అన్నారు. ఇప్పటికైనాఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వస్తావాలు తెలుసుకొని మాట్లాడాలని, నగర అభివృ ద్ధికి తమ పాలకవర్గం సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ సైపుల్ల బేగ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పారిశుధ్య పరికరాలు కొనుగోలులో అవినీతి జరిగిందని కనీసం మినిమం సెన్స్ లేకుండా మాట్లాడుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ వసీం మీద ఆధార రహిత ఆరోపణలు చేస్తున్నారని ఏవైనా ఆధారాలు ఉంటే మాట్లాడాలన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్,కమల్ భూషణ్,ఇషాక్, రహంతుల్లా, అనిల్ కుమార్ రెడ్డి, సంపంగి రామాంజనేయులు, నరసింహులు, నాయకులు కుళ్ళాయి స్వామి,రామచంద్ర,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.